ప్రజాశక్తి

ఆదివారం 4 ఫిబ్రవరి 2024 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



లెనిన్ సెంటరులో నిర్వహించిన ధర్నాలో టెండర్ల నమూనా కాపీలను దహనం చేస్తున్న నేతలు

ఫిట్‌నెస్ ఫీజుల పేరుతో వేలకోట్ల భారం

- ధర్నాలో సిపిఎం నేతలు సిహెచ్.బాబూరావు, కాశీనాథ్ ఆగ్రహం
- టెండరు నమూన కాపీలు దహనం

ప్రజాశక్తి - విజయవాడ : వాహనాల ఫిట్‌నెస్ ఫీజుల పేరుతో ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయల అదనపు భారం మోపుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు విమర్శించారు. ఫిట్నెస్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టేందుకు టెండర్లు పిలుస్తోందన్నారు. జిల్లాల వారి టెండర్లు దక్కించుకునేందుకు అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల ప్రయత్నాలు ప్రారంభించారన్నారు. ద్విచక్ర వాహనదారుల పైన తాజాగా ఫిట్నెస్ ఫీజులు మోపుతోందన్నారు. రూ.1900 నుండి రూ.15 వేల వరకు ఫిట్నెస్ ఫీజులను పెంచుతోందన్నారు. ప్రైవేటీకరణ పేరుతో భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. రవాణా శాఖలో ఫిట్నెస్ (బ్రేక్) సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను ప్రైవేటు కంపెనీలకు కట్టబెడుతూ పిలిచిన టెండర్లు రద్దు చేయాలని, అదనపు ఫిట్నెస్ ఫీజుల భారాలను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శనివారం విజయవాడ లెనిన్ సెంటర్లో సిపిఎం నగర కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. టెండర్ కాపీలను దహనం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భారాలను, ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పార్టీ కార్యకర్తలతో పాటు ఆటో, ముఠా, మోటార్ తదితర కార్మికులు కూడా ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.బాబూరావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడబలుక్కుని రవాణా శాఖ ద్వారా వాహనదారులపై భారీగా భారాలు వేస్తున్నాయన్నారు. ఫిట్నెస్ బ్రేక్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను జిల్లాల వారీగా బడా కంపెనీలకు కట్టపెట్టేందుకు టెండర్లు పిలవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే మోటార్ వాహనాల పన్ను, గ్రీన్ టాక్స్, టోల్ టాక్స్, భారీ పెనాల్టీలతో రవాణా (మిగతా 6లో)

పశ్చిమం రసవత్తరం

- టిడిపి, జనసేన పోటాపోటీ
- సీటు కోసం ఐదుగురు పోటీ
- టిడిపి నుంచి నలుగురు, జనసేన నుంచి ఒకరు
- పొత్తులో ఎవరికి సీటు దక్కేనో ?

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజక వర్గం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. మారిన రాజకీయ సమీకరణాలు అధికార, ప్రతి పక్షాల నేతలకు కునుకు లేకుండా చేస్తోంది. మరి ముఖ్యంగా విపక్ష కూటమి అయిన టిడిపి, జనసేనను ప్రశాంతంగా ఉండనీయడం లేదు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజక అభ్యర్థిని ఖరారు చేసింది. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ కు బదులుగా మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ షేక్ ఆసిఫ్‌కు ముఖమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అవకాశం కల్పించారు. దీంతో టిడిపి, జనసేనలో అభ్యర్థి పోరు రాజుకుంది. అధికార పక్షం ముస్లిం అభ్యర్థిని ప్రకటించిన నేపథ్యంలో ప్రతిపక్ష కూటమి ఎవరికి ఖరారు చేస్తుందనే దానిపై ఆసక్తి నెలకొంది. వైసిపి మాదిరిగానే టిడిపి, జనసేనలు ముస్లిం నేతకే సీటు కేటాయిస్తారా అని ఆ పార్టీ శ్రేణులు ఎదురు చూస్తున్నారు. దాదాపు నలుగురు నేతలు ఈ స్థానం కోసం పోటీ పడుతున్నారు. వీరిలో ముగ్గురు ముస్లిం నేతలు కూడా ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, మరో ముస్లిం నేత ఎంఎస్ బేగ్, జనసేన నేత పోతిన మహేష్‌లు పోటీ పడుతున్నారు. విజయవాడ పశ్చిమ సీటుకు తనకు కేటాయించాలంటూ బుద్దా వెంకన్న బహిరంగంగానే ఆ పార్టీ పెద్దలను కోరారు. దీంతో పాటుగా నియోజక వర్గంలో తనకు ఎంత పట్టు ఉందో నిరూపించుకునేందుకు బల ప్రదర్శన కూడా నిర్వహించారు. బుద్దా వెంకన్నకు అటు టిడిపి పెద్దలు చంద్రబాబుతోను ఇటు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తోను సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. టిడిపికి, చంద్రబాబుకు, లోకేష్‌కు వీర విధేయుడుగా పేరుంది. దీనికితోడు పశ్చిమ నియోజక వర్గంలో బిసిలు అధిక శాతంలో ఉండటంతో బుద్దా వెంకన్న కూడా బిసికి చెందిన నేత కావడం కలిసొస్తుందనే చర్చ సాగుతోంది. మరో వైపు గతంలో కార్పొరేటర్ గా పనిచేసిన అనుభవం మాత్రమే ఉన్న ఆసిఫ్‌ను ఇక్కడ ఇన్ ఛార్జ్ గా ప్రకటించగానే మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ కూడా యాక్టివ్ అయ్యారు. జలీల్ ఖాన్ రెండు పర్యాయాలు ఇక్కడ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో కాంగ్రెస్ నుంచి 2014లో వైసిపి నుంచి గెలిచారు. 2014లో వైసిపి నుంచి గెలిచిన జలీల్ ఖాన్ ఆ తర్వాత టిడిపిలో చేరిన విషయం తెలిసిందే. ముస్లిం ఓటర్లు ఎక్కువుగా ఉండటం, వైసిపి కూడా ముస్లిం అభ్యర్థిని ఖరారు చేయడంతో టిడిపి నుంచి జలీల్ ఖాన్‌కు టిక్కెట్ ఇచ్చే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. దీంతో పాటుగా ఈ దఫా తానే స్వయంగా పోటీలోకి దిగనున్నట్లు ఇది వరకే వెల్లడించారు. ఇదే పార్టీకి చెందిన మరో ముస్లిం నేత ఎంఎస్ బేగ్ కూడా పోటీలో ఉన్నారు. ఇతను మాజీ ఎమ్మెల్యే ఎంకె బేగ్ కుమారుడు. ఇతను మొన్నటి వరకు ఎంపి కేశినేని ప్రధాన అనుచరుల్లో ఒకరు. అయితే కేశినేని నానితో పాటు బేగ్ కూడా వైసిపిలో చేరుతారని ఊహించారు. కానీ బేగ్ మాత్రంలో టిడిపిలోనే ఉండి పోయారు. దీంతో ఈ దఫా పశిమ సీటు తనకు వస్తుందని ఆశిస్తున్నారు. మరో ముస్లిం నేత నాగూల్ మీరా కూడా రంగంలో ఉన్నట్లు చర్చ సాగుతోంది. బిసిలకు సీటు ఇస్తే తనకు కానీ, మైనారిటీలకు ఇస్తే నాగూల్ మీరాకు కానీ ఇవ్వాలని ఇది వరకు బుద్దా వెంకన్న ప్రకటించారు. మరో వైపు ఈ స్థానం టిడిపి, జనసేన పొత్తులో భాగంగా జనసేనకు కేటాయిస్తారనే చర్చ కూడా ఆ పార్టీలో జరుగుతోంది. గత ఎన్నికల్లో జనసేన నుంచి పోటీ చేసిన ఓటమి పాలైన పోతిన మహేష్ ఈ స్థానాన్ని ఆశిస్తున్నారు. గత నాలుగున్నరేళ్లుగా పనిచేసుకుంటున్నారు. దీంతో ఈ సారి పశ్చిమ సీటు తనదేనని ఆశలు పెట్టుకున్నారు. టిడిపి, జనసేన పొత్తుల్లో తనకే టికెట్ ఖాయమనే ధీమాలో ఉన్నా టిడిపిలో పెరుగుతున్న పోటీ నేపథ్యంలో ఆందోళనలు నెలకొన్నాయి.



పోస్టర్ ఆవిష్కరణలో నేతలు

7 నుండి ఎఫ్ఎంఆర్ఎఐ జనరల్ కౌన్సిల్ సమావేశాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎంఆర్ఎఐ) జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 7 నుండి 9వ తేదీ వరకు విజయవాడలో జరుగుతాయని మెడికల్ రిప్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు యువి కష్ణయ్య తెలిపారు. నగరంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో ఎంబి విజ్ఞాన కేంద్రంలో జరిగే ఈ సమావేశాల ప్రారంభ సభ ఈనెల 7వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగుతుందని తెలిపారు. ఆహ్వాన సంఘం ఛైర్మన్‌గా డాక్టర్ పూర్ణానంద్, ఎఫ్ఎంఆర్ఎఐ స్థాపకులు జె.ఎస్.మజుందార్, సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్, ఎఫెంఆర్ఎఐ అధ్యక్షులు రమేష్ సుందర్, ప్రధాన కార్యదర్శి శాంతనుభటర్జీ, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, బిఇఎఫ్ఐ, యుటిఎఫ్, అన్ని కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు ఈ సమావేశాల్లో పాల్గొంటారని తెలిపారు. రైట్ టు హెల్త్ నినాదంతో సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా (మిగతా 6లో)

6వ డివిజన్‌లో సిపిఎం కార్యాలయం ప్రారంభం

వార్త 6లో



రోడ్డు భద్రతా ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న దృశ్యం

రోడ్డు భద్రతా ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ : ది కష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ అనుబంధ సంఘాలతో 35 వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం విజయవాడలోని అసోసియేషన్ హాలు నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం 'రోడ్ సేఫ్టీ ర్యాలీ నిర్వహించారు. అధ్యక్షులు నాగుమోతు రాజా, ప్రధాన కార్యదర్శి అల్లాడ వీరవెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కుచ్చర్లపాటి సత్య నారాయణరాజు, కాజ (మిగతా 6లో)

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని గండ్రాయి గ్రామంలో మార్తి భాస్కరరావు గత నెల 29న మృతి చెందారు. వైఎస్ఆర్ బీమా కింద రూ.లక్షకు గానూ, మట్టి ఖర్చుల కింద శనివారం రూ.10 వేలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మిగిలిన 90వేలు వారి భార్య మార్తి జానకి బ్యాంకు ఖాతాకు జమచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి లూర్దు మేరీ (కెవి), గ్రామ వైసిపి ప్రెసిడెంట్ కనపర్తి ప్రసాద్, మండల రైతు విభాగ అధ్యక్షులు పల్లెబోయిన యలమందరావు, గ్రామ వైసిపి సెక్రటరీ కర్నె గామయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మిక్‌లో ముగిసిన అధ్యాపక శిక్షణ శిబిరం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మిక్ కళాశాల సిఎస్ఇ విభాగం ఆధ్వర్యంలో ఎఐసిటిఇ, ఎటిఎఎల్ గుర్తింపు పొందిన అధ్యాపక శిక్షణ శిబిరం శనివారం ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వంశీ కిరణ్ తెలిపారు. ఈ శిక్షణ శిబిరం అడ్వాన్స్ సైబర్ సెక్యూరిటీ అను అంశంపై సోమవారం మొదలై వారంరోజుల పాటు ప్రముఖ అంతర్జాతీయ యడ్యూటెక్ సంస్థ, ఎడ్యూ స్కిల్స్ వారి సహకారంతో కొనసాగినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 30 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రారంభ సభలో ఎఐసిటిఇ సలహాదారు డాక్టర్ రమేష్ ఉన్ని కృష్ణన్, ఎడ్యూస్కిల్స్ సిఇఒ, వ్యవస్థాపకుడు శుభజిత్ జగదేవ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వంశీ కిరణ్, సి ఎస్ ఈ విభాగం అధిపతి డాక్టర్ దేవర శెట్టి ప్రసాద్, వివిధ ఇంజనీరింగ్ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. శనివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఎడ్యూస్కిల్స్ అసోసియేట్ డైరెక్టర్ బిబేక్ రంజన్ పర్మానిక్ పాల్గొని అధ్యాపకులకు సర్టిఫికేట్ లు జారీ చేశారు.

వెంకటేశ్వర స్వామికి శేషవాహనం



ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల వాల్మీకోద్భవ వెంకటేశ్వర స్వామికి బూదవాడ గ్రామానికి చెందిన మట్టా ప్రతాపరెడ్డి దంపతులు రూ.లక్షల విలువైన శేష వాహనాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను సతీమణి, విమల భాను ఫౌండేషన్ చైర్మన్ విమలాభాను, నియోజకవర్గం యువ నాయకులు సామినేని ప్రసాద్ బాబు చేతుల మీదుగా ఆలయ చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్, ఆలయ కార్యనిర్వహణాధికారి రామ్ ప్రసాద్‌లకు వితరణగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం డైరెక్టర్స్ చింతల నరసింహారావు, దర్శి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. నిత్యాన్నదాన పథకానికి జగ్గయ్యపేట వాస్తవ్యులు నక్క వెంకట శివ రామకృష్ణ, నర్మద దంపతులు రూ.10 వేలను ఆలయసహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి డి.శ్రీరామవరప్రసాదరావుకు అందజేశారు. దాతలకు శ్రీస్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేసినట్లు ఆలయధర్మకర్తల మండలి చైర్మన్ కే.రవీంద్ర భరద్వాజ్ తెలిపారు.

వైసిపిపై నెట్టెం విమర్శలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: యధా రాజా తథా ప్రజా అంటారు ఆర్థిక ఉగ్రవాది జగన్ పాలకుడు అవడంతో రాష్ట్రంలో వనరులన్నీ దోపిడీకి గురై అరాచకం రాజ్యమేలుతోందని మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురాం అన్నారు. పట్టణంలోని రఘురాం నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. రఘురాం మాట్లాడుతూ తెలుగు దేశం హయాంలో చంద్రబాబు రాష్ట్రానికి కంపెనీలు తీసుకొస్తే జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి గంజాయి మూటలు తెచ్చాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకులు గింజపల్లి రమేష్, వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు రాంబాబు, పాల్గొన్నారు.

'ఆసరా'తో ఆర్థిక భరోసా

ప్రజాశక్తి - వత్సవాయి : వైఎస్ఆర్ ఆసరా పథకంతో అక్కచెల్లెమ్మలకు ఆర్థిక భరోసా లభిస్తుందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. వత్సవాయి మండలంలోని పోలంపల్లి గ్రామంలో రూ.1.60 కోట్లతో పోలంపల్లి – చిన్నమండవ రోడ్డు, అంగన్వాడీ కేంద్రం, సొసైటీ గోదాం తదితర అభివృద్ధి ప్రారంభ కార్యక్రమాలు, పోలంపల్లి గ్రామంలో 912 మంది పొదుపు సంఘాల్లోని అక్కాచెల్లెళ్లకు వైఎస్ఆర్ ఆసరా పథకం కింద సుమారు 72 లక్షల చెక్కును రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలభాను అందజేశారు.

ఎల్ఐసి నిర్వీర్యానికి కుట్ర



మాట్లాడుతున్న రవి కిషోర్

ప్రజాశక్తి - తిరువూరు : భారతదేశ ఆర్థిక వ్యవస్థకు దండుగా నిలుస్తున్న భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి)ను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా(ఎఓఐ) తిప్పికొడుతుందని ఎఓఐ ప్రధాన కార్యదర్శి రవి కిషోర్ పేర్కొన్నారు. ఎల్ఐసి తిరువూరు శాటిలైట్ బ్రాంచ్ పరిధిలో ఎఓఐ జనరల్ బాడీ సమావేశం తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం గూడెల్లి రాఘవరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య వక్తగా హాజరైన రవికిషోర్ మాట్లాడుతూ ఇన్సూరెన్స్ రంగంలో ఐదో స్థానంలో ఉన్న ప్రపంచంలోని దేశాల్లో మనదేశంలోని ఎల్ఐసి సంస్థ ఉందని, దీనికి కారణం ఏజెంట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. మనదేశ ప్రంచ వార్షిక ప్రణాళికలో ఎల్ఐసి వాటా గణనీయంగా ఉందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు రాయితీలిస్తూ ఎల్ఐసిని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. ఎఓఐ ఏజెంట్లు మిత్రులందరి సమస్యల పరిష్కారంకోసం ఉద్యమిస్తున్నట్లు ఏవోఐ రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా తిరువూరు శాటిలైట్ బ్రాంచ్‌లో గెలాక్సీ సాధించిన ఏజెంట్ మల్లెల రామకష్ణను, ఎమ్‌డి అర్‌టి సాధించిన ఏజెంట్ ఏడుకొండలు, ఈ ఏడాది లోపల 100 పాలసీలు కంప్లీట్ చేసిన పామర్తి అంకులు ఏ.నాగమణిలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఓఐ మచిలీపట్నం డివిజన్ అధ్యక్షులు వై.గాంధీ రామ్మోహన్, రాష్ట్ర కమిటీ సభ్యులు పంతంగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఎఓఐ సాటిలైట్ తిరువూరు బ్రాంచ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా గూడెల్లి రాఘవరావు, ప్రధాన కార్యదర్శిగా పామర్తి అంకులు, కోశాధికారిగా ఎం.నాగమణి, మర్సకట్ల రాజారావు, బుడుపుల సీతమ్మ, ఈలప్రోలు నాగేశ్వరరావు, పాలితి యా వెంకటేశ్వరరావు, బయ్యారపు శ్రీనివాసరావు తదితరులు ఎన్నికయ్యారు.

ఒక పూట సెలవు ప్రకటించాలని వినతి



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సిహెచ్.వెంకటేశ్వర్లుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) బృందం సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీ కార్మికులకు ప్రతి బుధవారం ఓ పూట సెలవుదినంగా అమలు చేయాలని, సబ్బులు, కొబ్బరి నూనె, చెప్పులు, 2 జతలు యూనిఫామ్, సంవత్సర కాలంలో 15 రోజులు ప్రభుత్వ సెలవులు అమలు చేయాలని, మహిళలకు అనారోగ్య సమస్య దృష్ట్యా అదనంగా 5 రోజులు సెలవులు అమలు చేయాలని, సమ్మె కాలపు జీతం, వెయ్యి రూ బోనస్ జి.ఓల ప్రకారం అమలు చేయాలని, హెవి లైసెన్స్ ఉన్న డ్రైవర్స్‌కి స్కిల్డ్ జీతం అమలు చేయాలని, ఇంజినీరింగ్ కార్మికులకు, ఆఫీసు స్టాఫ్‌కు వృత్తి నైపుణ్యాన్ని బట్టి సర్వీస్ ఆధారంగా సర్టిఫికెట్లు పరిశీలన చేసి, రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీ రిపోర్ట్ ప్రకారం స్కిల్ సెమిస్కిల్ జీతాలు అమలు చేయాలని, చనిపోయినా, అనారోగ్యంతో బాధపడుతున్నా దీర్ఘకాలికంగా డ్యూటీలకు హాజరు కాలేకపోతున్న కార్మికులకు, ఆ కుటుంబ సభ్యులకు పని కల్పించాలని, కొండపల్లి మున్సిపల్ మచ్చుర్ పాయింట్‌లో మహిళలకు టాయిలెట్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సిఐటియు కార్యదర్శి టి.సూరిబాబు, వైఎస్ ప్రెసిడెంట్ దేవుళ్ళు, సంయుక్త కార్యదర్శి జి.సురేష్, కోశాధికారి ప్రసాద్, నాయకులు లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్నఎల్‌బిఆర్‌సి యాజమాన్యం

ప్రజాశక్తి - మైలవరం : జెఎన్‌టియు కాకినాడ సెంట్రల్ జోన్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఎల్బీఆర్ సిఇ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జెఎన్‌టియు కాకినాడ సెంట్రల్ జోన్ బాల్ బ్యాట్మెంటన్ (మెన్, వుమెన్) ఇంటర్ కాలేజీ ఎట్ టోర్నమెంట్ కం సెలక్షన్ ట్రైల్స్ (2023- 24) ఈనెల 1,2 తేదీల్లో నూజివీడులో జరిగాయన్నారు. ఈ పోటీల్లో బాలుర విభాగంలో 13 జట్లు పాల్గొనగా ఎల్‌బిఆర్ సిఇ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని, బాలికల విభాగంలో 6 టీమ్‌లు పాల్గొనగా ఎల్‌బిఆర్ సిఇ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారన్నారు. షేక్ కాజా మొయుద్దీన్ షేక్ జాన్ బాషా, ఏ శివారెడ్డి యూనివర్సిటీ స్థాయిలో ఎంపికయ్యారన్నారు. వీరిని, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి వి.రాజ్‌కుమార్, అసిస్టెంట్ పీడీలు ఎస్.దుర్గారెడ్డి, బేబీ రాణిలను యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

నేడు మరుపిళ్ల కాంస్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ శాసనసభ్యులు, విజయవాడ నగరాభివృద్ధికి విశేష కృషిచేసిన సర్దార్ మరుపిళ్ళ చిట్టి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు జరుగుతుందని ఎపి నగరాల సంఘం అధ్యక్షులు బాయన బాబూజీ (బాబ్జీ) శనివారం తెలిపారు. ముఖ్యఅతిధులుగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి, శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాస రావు, విజయవాడ పార్లమెంట్ సభ్యు లు కేశినేని శ్రీనివాస్ (నాని), ఎమ్మెల్సీ రుహుల్లా, పశ్చిమ వైసిపి ఇన్‌ఛార్జి షేక్ ఆసిఫ్, ఆంధ్రప్రదేశ్ నగరాల సంఘం పూర్వ అధ్యక్షులు బాయన వెంకట్రావు, మరుపిళ్ళ చిట్టి మనవరాలు మరుపిళ్ళ ఉమా మోహనతిలక్, ఎపి నగరాల డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిళ్ళా సుజాత సత్యనారాయణతో పాటు ఎంతోమంది ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.

నూతన ఎంపిడిఒగా రాజీవ్

ప్రజాశక్తి - వత్సవాయి : నూతన ఎంపిడిఒగా విధుల్లో చేరిన టిసికెజె భరత్ రాజీవ్‌ని మండల పరిషత్ అధ్యక్షురాలు కొలుసు రమాదేశి శనివారం మర్యాదపుర్వకంగా కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: తమది పేదల పక్షపాతి ప్రభుత్వమని యువనాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 12వ వార్డు విద్యానగర్‌కు చెందిన పది కుటుంబాలు టిడిపిని వీడి అధికార వైసిపిలోకి చేరారు. వీరికి యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



పోలీస్‌స్టేషన్ సందర్శన

ప్రజాశక్తి - కంచికచర్ల : విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కంచికచర్ల పోలీస్ స్టేషన్‌ను శనివారం విజయవాడ రూరల్ డిసిపి కంచి శ్రీనివాసరావు. సందర్శించారు.. పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న కేసుల గురించి వాకబు చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖరరావు, కంచికచర్ల ఎస్సై సుబ్రహ్మణ్యం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..



రాజ్యాంగ ప్రవేశిక పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - తిరువూరు : డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలోని పలు ముఖ్యమైన అంశాలను ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు అర్థమయ్యేలా కృష్ణా – గుంటూరు నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు రూపొందించిన బాలల కోసం రాజ్యాంగ ప్రవేశిక పుస్తకాన్ని తిరువూరు మండల విద్యా శాఖాధికారి శ్యామసుందరరావు, శనివారం యుటిఎఫ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తకాలను మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలకు, లైబ్రరీలలో ఉంచేందుకు వీలుగా పంపించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మచ్చా శ్రీనివాస్, ఇ.వి.భరతకుమారి, ఎస్.ఉషా రాణి, ఆర్.వినయ్‌కుమార్, పి.నాగేశ్వరరావు, ఎన్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎంపిడిఒకు వికలాంగుల వినతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం ఎంపిడిఒ ఉమాదేవికి ది అక్షర వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు ఎస్.కె నూర్ భాషా ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఎస్‌పి ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు మొండితోక విజయ్‌మాదిగ పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు నెలకి రూ.6వేలు పెన్షన్ పెంచాలని, ఇంటి స్థలం లేని నిరుపేద వికలాంగులకు ఇంటి స్థలాలు కేటాయించాలని, చదువుకొని ఉన్న వికలాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ది అక్షర వికలాంగుల యాక్షన్ కమిటీ సభ్యులు ఎస్‌కె.నస్రత్, రామకృష్ణ, మహాలక్ష్మి, ఉత్తర, లక్ష్మీకాంతం, ఆకుమర్తి సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'సూపర్‌జోడి'

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నిరంతరం వినోదం, విజ్ఞానం అందించే జీ తెలుగు ఛానల్‌లో ఈనెల 4వ తేదీన సూపర్ జోడి పేరుతో ప్రత్యేక వినోద కార్యక్రమం నిర్వహిస్తున్నామని చానల్ ప్రతినిధి కె. చందు ఒక ప్రకటనలో తెలిపారు. సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షోగా లాంచ్ చేసిన ఈప్రదర్శనను ఆదివారం సాయంత్రం ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. ప్రేక్షకులు కోరుకునే విధంగా అద్భుతమైన డ్యాన్స్ ఫెర్ఫార్మెన్స్‌తో పాటు, మధ్యమధ్యలో వినోద భరిత కార్యక్రమాలు కూడా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వీక్షించి చక్కటి వినోదాన్ని ఆస్వాదించవచ్చని తెలిపారు.

మర్లపాలెం వద్ద సర్వీస్ రోడ్డు కొనసాగించాలని వినతి

ప్రజాశక్తి-గన్నవరం : నున్న నుండి చిన అవుటపల్లి వరకు కొత్తగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్డుకు మర్లపాలెం రైల్వే గేటు వద్ద సర్వీస్ రోడ్డును కొనసాగించేలా కేంద్రంలోని అధికారులతో మాట్లాడాలని కోరుతూ శనివారం మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరికి రైతులు వినతిపత్రం సమర్పించారు. మర్లపాలెం గ్రామానికి చెందిన రైతులు కంభంపాటి హేమంత్ కోటేశ్వరరావు, కంభంపాటి రమేష్ బాబు, మేడసాని వెంకట రామకష్ణారావు, జాస్తి పరమేశ్వరరావు, కంభంపాటి నాగేశ్వరరావు, మద్దినేని శ్రీనివాసరావు, కంభంపాటి శ్రీధర్, మేడేపూడి అశోక్, కంభంపాటి నాని, వీరపనేని గూడెం గ్రామానికి చెందిన ఆరుమళ్ళ కష్ణారెడ్డిలు ఎంపీని కలిశారు. వీరపనేని గూడెం పారిశ్రామికంగా ఎంతో అభివద్ధి చెందుతుందని చెప్పారు. అదేవిధంగా తెంపల్లి, మెట్లపల్లి, వీరపనేని గూడెం, మర్లపాలెం గ్రామాలు వ్యవసాయ ఉత్పత్తుల పరంగా అభివద్ధిలో ఉన్నాయని చెప్పారు. కొత్త బైపాస్ నిర్మాణంలో మర్లపాలెం వద్ద సర్వీస్ రోడ్డు లేదని కాంట్రాక్టర్ చెబుతున్నట్లు తెలిపారు.



ఎంపి బాలశౌరికి వినతిపత్రం అందిస్తున్న రైతులు

ఈ సర్వీస్ రోడ్డును తొలగిస్తే పై గ్రామాలకు వెళ్లేందుకు సదుపాయం లేకుండా పోతుందన్నారు. ఐదు కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లవలసి వస్తుందన్నారు. దీనివలన ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని చెప్పారు. కేంద్రంలోని సంబంధిత అధికారులతో మాట్లాడి మరల పాలెం వద్ద సర్వీస్ రోడ్డును కొనసాగించేలా చూడాలని ఎంపీకి విన్న వించారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు.

'సిద్ధం' సభకు ఆర్‌టిసి బస్సులు కేటాయించడం తగదు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జగన్ పాలలో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారిందని అందుకు నిదర్శనమే ఏలూరు జిల్లా దెందులూరులో జగన్ మోహన్ రెడ్డి బహిరంగ సభకు ఆర్టీసీ బస్సులు కేటాయించడం అని ఎస్ఎఫ్ఐ, జిల్లా అధ్యక్ష కార్యదర్శి, ఉపాధ్యక్షులు ప్రేమ్, సమరం, చిల్లర రాజేష్ లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.సభ కోసం ఏకంగా ఇంటర్మీడియట్ పరీక్షలు వాయిదా వేయడంతో ఐదు లక్షల మంది విద్యార్థులు ఆందోళన గురయ్యారన్నారు. విద్య శాఖ అధికారులను బెదిరించి 11 జిల్లాల నుండి 1,357 బస్సులు పంపించడం దేనికి సంకేతం అన్నారు. మచిలీపట్నం కష్ణా విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు బస్సులు సరిపోక పుట్ బోర్డులో వేలాడుతూ ప్రాణాల్ని అరిచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారన్నారు.

జగన్ మోహన్ రెడ్డి దెందులూరులో జరుగుతున్న సిద్ధం సభకు కృష్ణా యూనివర్సిటీకి వెళ్లవలసిన ఆర్ టి సి బస్సు లను సభకు మళ్లించిన తీరును తీవ్రంగా ఖండిస్తూ మచిలీపట్టణం బస్టాండ్ వద్ద కష్ణా జిల్లా టి ఎన్ ఎస్ ఎఫ్ మరియు తెలుగు యువత అనుబంధ విభాగాలు ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ మోటమర్రి బాబా ప్రసాద్ ,రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు డా .హసీమ్ బేగ్,టి ఎన్ ఎస్ ఎఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు .



ఆర్‌టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆర్టీసీలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీఎస్ఆర్టీసీ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ వి తులసీరామ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం అవనిగడ్డ విచ్చేసిన ఆయన ఆర్టీసీ డిపో మేనేజర్ కే హనుమంతరావుని కలిసి వినతిపత్రం అందజేశారు. ఏపీఎస్ఆర్టీసీలు అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికుల సర్క్యులర్ ప్రకారం జీతాలు కాంట్రాక్టర్లు సక్రమంగా చెల్లించడం లేదని, ఈఎస్ఐ పీఎఫ్ సొమ్ము వారి ఖాతాలో జమవుతున్నది లేనిది కూడా తెలియడం లేదన్నారు. ఈఎస్ఐలు కుటుంబ సభ్యులను చేర్చకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల సంవత్సరానికి ఒకసారి పిఎఫ్ ఈఎస్ఐ రసీదులు ఇవ్వాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి పెరిగే డి ఎ తో కలిపి చెల్లించాల్సిన జీతం సర్క్యులర్ నోటీస్ బోర్డులో పొందుపరచాలన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, స్వీ పి ంగ్ క్లీనింగ్ వారికి మెటీరియల్ కాంట్రాక్టర్ ఇచ్చే విధంగా చూడాలని, ప్రతినెల 10వ తేదీ లోపు జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ కరీం పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం : భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డును ఆంధ్రప్రదేశ్‌లోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసి, కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తోందని సీఐటీయు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు శ్రీనివాసరెడ్డి విమర్శించారు. శనివారం గన్నవరంలోని సంఘ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్ని రాష్ట్రాలలో సంక్షేమ బోర్డును చాలా చక్కగా నిర్వహిస్తుండగా, ఏపీలో సీఎం జగన్ భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ లో 32 వేల క్లెయిమ్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. బోర్డులోని 1,600 కోట్ల రూపాయలను నవరత్నాలకు దారి మళ్లించి అన్నీ నవరత్నాలు ద్వారా ఇవ్వటమేగానీ నిర్మాణ కార్మికులకు ప్రత్యేకంగా ఏమీ ఇచ్చేదిలేదని ప్రభుత్వం చెబుతోందన్నారు. భవన కార్మికుల సంక్షేమం కోసం సెస్ వసూలు చేస్తూ వేల కోట్ల రూపాయలు పోగేసుకుంటున్నారని ఆరోపించారు. కార్మికులకు ఏఒక్కరికీ న్యాయం చేయలేదన్నారు. ఎన్ని పోరాటాలు చేసినా జగన్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి స్పందించి సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు న్యాయం చేయాలని లేకపోతే రానున్న



మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

ఎన్నికల్లో కార్మికులు ఆయనను ఇంటికి పంపుతారని స్పష్టం చేశారు. ముఖ్యంగా దేశంలో బీజేపీ ప్రభుత్వం కూడా 1996 చట్టాన్ని లేబర్ కోడ్లో కలిపి వేసిందన్నారు. ఇది భవన కార్మికులకు తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు. దేశంలో దేశ్కి బచావో మోదీ హటావో నినాదంతో రైతులు, కార్మికులు, గ్రామీణ పేదలు కలిసి ఫిబ్రవరి 16న నిర్వహించ తలపెట్టిన గ్రామీణ బంద్ కు భవన నిర్మాణ కార్మికులు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు చెరువుగట్టు ప్రసాద్, ఎం. ఆంజనేయులు, నాగరాజు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుడికి నష్టపరిహారం అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : గత నెల 30వ తేదీన భవనం పై నుండి ప్రమాదవశాత్తు జారిపడ్డ మోదుమూడి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి నాగరాజు శుక్రవారం ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మరణించాడు. దీనిపై స్పందించిన భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు కుటుంబానికి రూ ఆరు లక్షల నష్టపరిహారం ఇప్పించారు. మరణించిన నాగరాజుకు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. తల్లిదండ్రులు కూడా ఇతనిపైనే ఆధారపడటంతో ఆ కుటుంబం పరిస్థితి రోడ్డున పడినట్లు అయింది. జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు కంచర్లపల్లి వేణుగోపాలరావు, జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్, జిల్లా కార్యదర్శి అన్నపరెడ్డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

- గుడివాడ మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ మున్సిపాలిటి అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దష్టి పెడతామని మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రమణ్యం అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకర్లుతో మాట్లా డుతూ పట్టణ అభివద్ధిలో భాగస్వామ్యం అవుతూ, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం, ప్రజల సమస్య లను పరిష్కరించడంపై ప్రత్యేక దష్టి సారిస్తానన్నారు. ప్రజలు నేరుగా సమస్యలు తమ దష్టికి తీసుకురా వచ్చన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పురపాలక సంఘ ఉద్యోగులు, పట్టణంలోని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందజేశారు.

ఆడుదాం ఆంధ్ర విజేతలకు బహుమతులు : ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్‌లో బాలుర, బాలికల పోటీల్లో నియోజకవర్గ విన్నర్స్‌లకు మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రహ్మణం, అసిసెంట్లు కమిషనర్ టి.వి.కృష్ణారావులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఇటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసిన మున్సిపల్ షాపు అసోసియేషన్ సభ్యులు

గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా పదవీబాధ్యతలను స్వీకరించిన బాలసుబ్రమణ్యంను శనివారం ఆయన ఛాంబర్‌లో గుడివాడ మున్సిపల్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో షాపు అసోసియేసన్ అధ్యక్షులు నవోదయ శ్రీనివాస్, సభ్యులు సయ్యద్ గఫార్, కొత్త సుబ్బారావు, రాయపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం



కమిసనర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం



సాయం అందిస్తున్న శ్యామ్ కిషోర్‌నాయుడు

మట్టి ఖర్చులు సాయం అందజేత

ప్రజాశక్తి మోపిదేవి : శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు మట్టి ఖర్చుల నిమిత్తం మృతుని కుటుంబానికి సాయం అందించారు. మోపిదేవి పంచాయతీలో గల బోడగుంట గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ యేసుపాదం (40) గుండెపోటుతో శుక్రవారం రాత్రి ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న శ్యామ్ కిషోర్ శనివారం ఉదయం యేసుపాదం భార్య భాగ్యలక్ష్మికి రూ. 6,500 నగదును అందజేశారు. యేసుపాదం మృతదేహానికి తొలుత శ్యామ్ కిషోర్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు తేళ్ల బాబు, కొమ్ము లాభాను, పిండి వెంకటేశ్వరరావు, కొక్కిలిగడ్డ నాగభూషణం, కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, కొక్కిలిగడ్డ రాజారావు, కొక్కిలిగడ్డ రాణి, కొడమల చిన్నారి, కొక్కిలిగడ్డ సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

'యువదళం'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గన్నవరం : యువతకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని వెలుగెత్తి చాటేందుకు గన్నవరంలో నిర్వహిస్తున్న యువదళం కార్యక్రమానికి తెలుగుయువత నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గన్నవరం నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు పరుచూరి నరేష్ పిలుపునిచ్చారు. గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ పక్కనే ఆదివారం సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావ్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగా యువత ఉపాధి అవకాశాలు లేక వలసబాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థులకు పెన్నులు, అట్టలు పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు : బాధ్యతగా చదువుకుంటే మరిన్ని ప్రోత్సాహక బహుమతులు అందుకోవచ్చని పెద్ద ఆవుటపల్లి పాఠశాల పూర్వ విద్యార్థి, గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు జవహర్ లాల్ అన్నారు. శనివారం మండలంలోని పెద్ద అవుటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోయపాటి వెంకటసుబ్బయ్య, సుబ్బమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు బోయపాటి సీతా రామాంజనేయులు, బోయపాటి శ్రీమన్నారాయణ లు 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, జామంట్రీ బాక్సులు, స్కేలు, పెన్నులు అందజేశారు. ఇద్దరు పేద విద్యార్థులకు వెయ్యి రూపాయల చొప్పున నగదు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె శేషు కుమారి మాట్లాడుతూ దాతలు తమకు వస్తున్న పెన్షన్ సొమ్ము నుంచి ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు ఈ విధమైన సహాయం అందించడం అభినందనీయం అన్నారు. దాత శ్రీమన్నారాయణ మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరం మరింత మందికి ప్రోత్సాహం అందించడం కోసం ప్రయత్నం చేస్తామన్నారు.

అవనిగడ్డలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మూడవ వార్డులో టిడిపి జనసేన పార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఉమ్మడి మేనిఫెస్టో ఆరు గ్యారెంటీలపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లా రీ వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, పార్టీ నాయకులు బం డే రాఘవ, బచ్చు రఘునాథ్, అడపా శ్రీనివాసరావు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, గరికపాటి హరి, ఘంటసాల రాజామోహన్రావు పాల్గొన్నారు.

కుట్టుశిక్షణ సర్టిఫికెట్లు అందజేత



సర్టిఫికెట్లు అందుకున్న మహిళలు

ప్రజాశక్తి తిరువూరు : మహిళలు పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ కుటుంబానికి ఆర్థిక చేయూత నందిస్తున్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీదేవి అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి శనివారం తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ మహిళల సమస్యలపై నికరంగా పోరాడేది ఐద్వా మాత్రమే అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు మహిళల పట్ల చిన్నచూపు చూస్తున్నాయన్నారు. అనంతరం కుట్టు శిక్షణా కేంద్రం అధ్యక్షురాలు తులసీరాణి, మాస్టర్ ఎం.నాగమణి, ఐద్వా జిల్లా నాయకురాలు ఎస్.కుమారిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మరియమ్మ ఎం.లక్ష్మి, సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ కడిమి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

బిసిలకు అవకాశమివ్వాలి : భూలక్ష్మి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : బిసిలకు అధిక ప్రాధాన్యత నిచ్చే టిడిపి నుండి స్థానికురాలిగా, బిసి సామాజిక వర్గానికి చెందిన తనకు టిడిపి తరుపున పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కొండపల్లి మున్సిపాల్టీ 17వ వార్డు కౌన్సిలర్ ముప్పసాని భూలక్ష్మి కోరారు. ఆమె నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మైలవరం నియోజకవర్గంలో ప్రతిసారి ఒకే సామాజిక వర్గానికి చెందినవారు, స్థానికేతరులు మాత్రమే శాసన సభ్యులుగా కొనసాగుతున్నారని అన్నారు. మైలవరంలో బీసీ ఓటు బ్యాంకు ఎక్కువ ఉందని, వైసిపి కూడా ఇన్‌ఛార్జిగా (యాదవ సామాజిక వర్గం) బిసిలకు కేటాయించారన్నారు. సీటు ఇవ్వని పక్షంలో పార్టీతో సంప్రదించి అనంతరం స్వతంత్రంగా బరిలోకి దిగుతామన్నారు.

'సిద్ధం' బస్సులు వెనక్కి పంపి నిరసన

ప్రజాశక్తి - మైలవరంత : ఏలూరులో ఈ నెల 3 తేదీన సీఎం జగన్ పాల్గొనే సిద్ధం సభకు జనాలను తరలించేందుకు ఏర్పాటు చేసిన బస్సులు ఎక్కకుండా వెనక్కి పంపి తమ నిరసనను వ్యక్తం చేశారు వైసిపి నాయకులు. స్థానిక సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌ను కాదని మైలవరం జడ్పిటిసి సర్నాల తిరుపతిరావును మైలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా శుక్రవారం వైసిపి అధిష్టానం ఆరో విడతలో ప్రకటించిన విషయం విధితమే. శనివారం సిఎం జగన్ ఏలూరులో జరిగే సిద్ధం సభకు 34 ప్రైవేట్ పాఠశాలల బస్సులను జనాలను తరలించేందుకు ప్రస్తుతం మైలవరం నియోజకవర్గ బాధ్యతలు చూస్తున్న ఎంపీ కేశినేని నాని, పడమట సురేష్ బాబు ఏర్పాటు చేశారు. అయితే మైలవరం రెడ్డిగూడెం మండలాల నుండి 2,3 బస్సులు తప్ప మిగతా బస్సులన్నింటిని స్థానిక నాయకులు వెనక్కిపంపించారు. జి.కొండూరు మండలం నుండి కూడా అతి తక్కువగానే బస్సులు వెళ్ళినట్లు సమాచారం.

డాక్టర్ పరమానంద్ శుక్లాకు ప్రతిష్టాత్మక అవార్డు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కానూరులోని షామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్ హిందీ అధ్యాపకులు డాక్టర్ పరమానంద్ శుక్లాకు దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 'విద్యా వాచస్పతి సరస్వత్ సమ్మాన్' అవార్డు లభించింది. ఈ సందర్భంగా పాఠశాలలోని శనివారం జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు అభినందించారు. ఈసందర్భంగా స్కూల్ సీఈవో సుమన్ త్యాగరాజ్, స్కూల్ అధ్యక్షులు టి.మోనికా సుమన్ త్యాగరాజ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పరమానంద్ శుక్లాకు దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడం అభినందనీయమని తెలిపారు. హిందీ అధ్యాపకులుగా ఎంతో కృషి చేస్తున్నారని ముఖ్యంగా హిందీలో సులభంగా మాట్లాడటంతో పాటు హిందీ భాష అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు.



ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నాయకులు

సీట్ల కేటాయింపు కొలిక్కి రాక అయోమయంలో టిడిపి, జనసేన

ప్రజాశక్తి - వీరులపాడు : రాష్ట్రంలో ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో వివిధ రాజకీయ పార్టీలు ప్రజలలో తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో బిజీగా ఉన్నారు. అయితే ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన సంక్షేమ పథకాలపై పూర్తి విశ్వాసంతో అధికారంలోకి వస్తామని ప్రచారం చేసుకుంటుండగా ఎలాగైనా అధికార పార్టీని గద్దె దించేందుకు ప్రతిపక్షాలు విశ్వ ప్రయత్నాలు చేస్తూ ఉన్నాయి. దీనిలో భాగంగానే తెలుగుదేశం జనసేన కలిసి పొత్తుతో ముందుకు వెళుతున్నాయి. ఇంతవరకు అధినాయకులు సీట్ల సర్దుబాటు విషయంలో ఓ క్లారిటీ రాకపోవడంతో, రెండు పార్టీల కేడర్లలోనూ ఒక రకమైన సందిగ్ధత నెలకొంది. ఎవరికి వారే యమునా తీరు అన్న చందాన అటు తెలుగుదేశం ఇటు జనసేన పార్టీలు వేరువేరుగా ప్రజలలోకి తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

తెలుగుదేశం కేడర్ ఒకింత దూకుడుగా ప్రచారం నిర్వహిస్తున్నప్పటికీ, నియోజకవర్గానికి కొత్త అయినప్పటికీ పొత్తులో భాగంగా తమ అధినేత తమకు ఖచ్చితంగా నందిగామ సీటు కేటాయిస్తారనే భావనతో జనసేన పార్టీ తరపున తంబళ్లపల్లి రమాదేవి ముందుకు సాగుతున్నారు. జనసేన కేడర్‌ను టిడిపి నియోజకవర్గ నాయకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని బహాటంగానే చెప్పున్నారు. కనీసం పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న కేశినేని శివనాద్ వర్గం కూడా జనసేన పార్టీ క్యాడర్‌ను కలుపుకొని వెళ్లట్లేదని అభిప్రాయం జనసేన పార్టీ కార్యకర్తల్లో బలంగా ఉంది. ఏది ఏమైనప్పటికీ సీట్ల సర్దుబాటు విషయంలో ఇరు పార్టీల అధినాయకులు ఓ నిర్ణయానికి వచ్చి సీట్లు కేటాయింపుపై తుది నిర్ణయం తీసుకునే వరకు ఇటువంటి గందరగోళ పరిస్థితులుంటాయని. నందిగామ నియోజకవర్గం ప్రజలంటున్నారు.

వారికి ప్రజలే గుణపాఠం చెబుతారు : కేశినేని చిన్ని

ప్రజాశక్తి - తిరువూరు : పార్టీలో ఉండి పదవులు అనుభవించి వేరే పార్టీలోకి వెళ్లిన జంపు జిలానీలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు గట్టి గుణపాఠం చెప్తారని టిడిపి విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కేశినేని చిన్ని అన్నారు. ఇన్‌ఛార్జ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తిరువూరు వచ్చిన ఆయనకు నియోజవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్తు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన వైసీపీ నాయకుడు షేక్ షాహీన్ పాషా, వడ్డెర సామాజిక వర్గానికి చెందిన మరికొంతమంది చిన్ని సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరి రామారావు చెరుకూరి రాజేశ్వరరావు గద్దె వెంకటేశ్వర రావు పట్టణ అధ్యక్షులు బొమ్మసాని మహేష్ మండల అధ్యక్షుడు ఎదురు వెంకట నర్సిరెడ్డి నగర పంచాయతీ మాజీ చైర్ ర్సన్ మరకాల కష్ణకుమారి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని పద్మశాలి శ్మశాన వాటిక అభివద్ధి పనులు ప్రారంభమైనట్లు జగ్గయ్యపేట పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి తెలిపారు. శనివారం పద్మశాలి సంఘ ప్రతినిధులు అల్లి రవిచంద్, చెరుపల్లి నాగరాజు రబ్బా నరసింహారావు కుకడపు సురేష్, సంఘ పెద్దలు మునిని శివకుమార్, అల్లి లక్ష్మీ కిషోర్, గోశిక శ్రీనివాసరావు మెడికల శ్రీనివాసరావు, పిల్లలమర్రి లచ్చయ్య, బేతు సాయి, బొట్ల వీరభద్రం, తుమ్మ ధనంజయ్, మునినిహరి, పట్టణంలోని ముత్యాల రోడ్‌లో బైపాస్ రోడ్డు వద్ద ఉన్న శ్మశాన వాటికలో ప్రభుత్వ పరంగా నిధులు మంజూరైన 30 లక్షల రూపాయలన్నితో జరుగు పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు, సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ శ్మశాన వాటికలో కర్మల సత్రం భవన నిర్మాణం, దహన సంస్కారాల కోసం ప్రత్యేక షెడ్డు నీటి సదుపాయం కరెంటు వంటి అభివద్ధి పనులు మొదలుపెట్టినట్టు తెలిపారు. మరో 10 లక్షల సాధారణ నిధులతో స్మశాన వాటిక కు వెళ్లే దారిని అభివద్ధి పరచడం జరుగుతుందన్నారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సహకారంతో స్మశాన వాటిక స్థలంలో సుమారు 300 ట్రిప్పుల మట్టితో ఎత్తు పెంచడం గోతులను లెవెల్ చేయటం జరుగుతుందన్నారు. స్మశాన వాటిక అభివద్ధికి 40 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించిన ఉదయభానుకు మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్రలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ శ్రీనివాసరావు, పద్మశాలీలు పాల్గొన్నారు.

ఎస్ఐను కలిసిన ఐక్యవేదిక నాయకులు

ప్రజాశక్తి విసన్నపేట : విస్సన్నపేట నూతన ఎస్ఐగా ఉద్యోగ భాద్యతలు చేపట్టిన జి.రామకష్ణను బహుజన దళిత ఐక్యవేదిక సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారిలో సభ్యులు కొండా రాజ్ కుమార్, మేకల జ్ఞాన రత్నం తదితరులు పాల్గొన్నారు.

ఎఐఐలో అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్స





ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : కానూరులోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ (ఎఒఐ)లో 60 సంవత్సరాల వ్యక్తికి అత్యంత క్లిష్టమైన లింబ్ సాల్వేజ్ సర్జరీ విజయవంతంగా నిర్వహించినట్లు ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ విజయ్ కోడూరు తెలిపారు. హాస్పటల్ కాన్ఫరెన్స్‌హాల్‌లో శనివారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగి ఎడమ భుజం, దిగువ మెడ భాగంలో అల్సెరోప్రొలిఫెరేటివ్ కణితిని కలిగిఉన్నాడని తమ హాస్పటల్ వైద్య బృందం విజయవంతంగా కణితిని తొలగించినట్లు తెలిపారు. రోగి ప్రస్తుతం శస్త్ర చికిత్స అనంతరం చికిత్సలో ఉన్నాడని సమగ్ర చికిత్స కొరకు అతనికి కీమోథెరపీని కూడా ప్రారంభించినట్లు తెలిపారు. క్యాన్సర్ చికిత్సలో పూర్తిస్థాయి నిష్ణాతులైన వైద్య నిపుణులతో తమ హాస్పటల్ విశేష కృషి చేస్తుందని తెలిపారు. రోగి తీవ్ర ఇబ్బందులు పడుతూ తమ హాస్పటల్‌ను సంప్రదించాడని వైద్య పరీక్షలు అనంతరం కణితి ఉందని గుర్తించి శస్త్ర చికిత్సకు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. తమ హాస్పటల్ వైద్య బృందం డాక్టర్ శ్రీకాంత్ నేతృత్వంలో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.

'పెద్దల అండదండలతోనే స్మగ్లింగ్'

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఐటి కంపెనీలు తీసుకొస్తే, జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి గంజాయి తెచ్చాడని, దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు మాత్రం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండటం జగన్‌రెడ్డి పాలనకు నిదర్శనమని టిడిపి పశ్చిమ నాయకులు ఎంఎస్.బేగ్ విమర్శించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ అధికార వైసిపి నేతల కనుసన్నల్లో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా స్మగ్లింగ్ జరుగుతుందన్నారు. గంజాయి మాఫియా కి ఏపీ సర్కారు పెద్దలు అండదండలు ఉన్నాయని తెలిసి కొంతమంది పోలీసులు గంజాయి స్మగ్లర్ల అవతారం ఎత్తారన్నారు. 22 కిలోల గంజాయితో కాకినాడ ఏపీఎస్పీ మూడవ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ మరో కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు చిక్కడం ఏపీలో పోలీసులే గంజాయి స్మగ్లర్లగా మారిన దుస్థితిని వెల్లడిస్తోందన్నారు.

జిఐజి ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జి.ఐ.జి. ఇంటర్నేషనల్ స్కూల్ ఐదో వార్షికోత్సవ వేడుకలు శనివారం నగరంలోని ఎస్.ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిబిఎస్ఇ రీజనల్ ఆఫీసర్ శేఖర్ చంద్ర మాట్లాడుతూ జీ.ఐ.జి స్కూల్‌లో విలువలతో కూడిన విద్యతోపాటు శారీరకంగా, మానసికంగా, ఆత్మ స్థైర్యాన్ని, పెంపొందించేలా విద్యాబోధన సాగుతోందని కొనియాడారు. ఆనంతరం జి.ఐ.జి విద్యాసంస్థల అధినేత కమల్ గుప్తా మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య ఎప్పటికైనా ఉన్నతాశిఖరాలను అధిరోహించడానికి తోడ్పడుతుందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణారెడ్డి ఎకడమిక్ నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. ఈ వార్షికోత్సవంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాల్గొని విజయ వంతం చేశారు.

రెడ్డిగూడెం ఎస్ఐగా గోవింద్



ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా యు.గోవింద్ శనివారం బాధ్యతలు చేపట్టారు. నున్న పోలీస్‌స్టేషన్ నుండి రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు. అందరి సహకారంతో మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పాత పెన్షన్ విధానం అమలు చేసే పార్టీలకే ఓటు

ప్రజాశక్తి - నందిగామ : పాత పెన్షన్ విధానం అమలు చేసే పార్టీలకే ఓటు వేయాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం వాల్ పోస్టర్లు విడుదల చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బొద్దుకోలు రమణయ్య మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేసే రాజకీయ పార్టీలకే ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నందిగామ అధ్యక్ష, కార్యదర్శులు ఎంవిఎస్ఎన్ బెనర్జీ, సిహెచ్.నరసింహారావు, రాష్ట్ర కౌన్సిలర్ గంగరాజు, నాయకులు రామారావు, జక్కనచార్యులు, శ్రీనివాసరావు, నాగుల్ మీరా, యలమందయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలికల విజయ కేతనం

ప్రజాశక్తి - తిరువూరు : ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీలలో తిరువూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు జిల్లా స్థాయిలో విజయ కేతనం ఎగరవేశారు. నియోజకవర్గస్థాయిలో ప్రథమ స్థానంలో విజేతలైన బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ఈ నెల రెండో తేదీన జిల్లాస్థాయిలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన క్రికెట్ పోటీల్లో పాల్గొని తృతీయ స్థానాన్ని సాధించినట్లు ఫిజికల్ డైరెక్టర్ సుకన్య తెలిపారు. విజేతలకు రూ.పదివేలు నగదు, కాంస్య పతకాలు, సర్టిఫికెట్లు, ట్రోఫీని సొంతం చేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా విజేతలను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు అభినందించారు.

కేవలం పది నిమిషాల్లోనే స్మార్ట్ ఫోన్ డెలివరీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద ఎలక్ట్రానిక్ కంపెనీ అయిన శాంసంగ్ ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ ఎస్24 ఫోన్ ఎంపికచేసిన నగరాలలో కేవలం 10 నిముషాల్లోనే డెలివరీ చేసే సౌకర్యం కల్పించినట్లు శాంసంగ్ షోరూమ్ మేనేజర్ కె.ఎం.ఎస్.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. త్వరగా డెలివరీ అందించేందుకుగానూ బ్లింకిట్ సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపారు. గెలాక్సీ ఎస్24, గెలాక్సీ 24 ప్లస్, గెలాక్సీ స్మార్ట్ ఫోన్లను ఆర్డర్ ఇచ్చిన పది నిముషాలలో డెలివరీ అందించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వివరాలకు దగ్గరలోని శాంసంగ్ స్టోర్ నందు సంప్రదించవచ్చని తెలిపారు.

కార్మికులలకు వర్గ చైతన్యం కలిగించడమే లెనిన్ సిద్ధాంతం

- ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ సహాయ కార్యదర్శి టి. చంద్రపాల్



ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ సహాయ కార్యదర్శి టి. చంద్రపాల్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కార్మిక వర్గం దానంతట అదే వర్గ స్పృహ సంతరించుకోదని కార్మిక వర్గానికి అవసరమైన వర్గ చైతన్యం బయటనుంచి కల్పించాలనేది లెనిన్ మూల సూత్రీకరణలో ఒకటని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ జాయింట్ సెక్రటరీ టి. చంద్రపాల్ పేర్కొన్నారు. సిద్ధాంత వేత్త, కార్యదక్షుడు, మేథావి, ప్రపంచంలోనే తొలి సోషలిస్ట్ విప్లవ నేత కా? లెనిన్ శత వర్ధంతిని పురస్కరించుకుని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్, మచిలీపట్నం ఆధ్వర్యంలో శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో టి. చంద్రపాల్ పాల్గొని ప్రసంగిస్తూ, ఉద్యమం విజయం సాధించాలంటే కార్మిక వర్గం తన సహజ మిత్రులైన రైతాంగాన్ని ఉద్యమోమ్ముఖులను చేయడం అనవార్యమని గుర్తించి కార్మిక, కర్షక మైత్రికి సైద్ధాంతికంగానూ, ఆచరణాత్మకంగానూ పునాదులు వేసిన వ్యూహకర్త లెనిన్ అని వివరించారు. కార్మికులు జీవన స్థితి మెరుగుపరచుకోవడానికి, వేతనాలు పెంచుకోవడానికి, పనిగంటలు తగ్గించుకోవడానికి, దాడుల నుంచి రక్షించుకోవడానికి వర్గ దక్పథం తప్ప ప్రత్యామ్నాయం లేదని లెనిన్ మహాశయుడు బోధించారని తెలిపారు. కార్మిక వర్గం శక్తివంతంగానూ, హదయపూర్వకంగా ఐక్యతకోసం కషిచేస్తే జాతి, మతాలతో నిమిత్తం లేకుండా ప్రపంచ కార్మికులందరితో కలసి అపూర్వ ఐక్యత నిర్మించగలమని సైద్ధాంతికంగా నిరూపించిన సిద్ధాంతకర్త కాఎఎ లెనిన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జె. సుధాకర్, జి. కిషోర్ కుమార్, టి. చంద్రపాల్, ఎల్. రాజశేఖర్, వి.ఆర్.ఎన్. ఠాగూర్, బి. శ్రీనివాస్, ఎస్.వి. రత్నారావు, వై. స్వామినాథ్, పి. నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

8న మచిలీపట్నంలో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం,స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు 8వ తేదీ గురువారం మచిలీపట్నంలోని పవిత్ర డిగ్రీ కాలేజీ అవరణలో మేగాజాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు మరియు నైపుణ్యాభివద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు లు ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ మెగా జాబ్ మేళాలో) వరుణ్ మోటార్లు ప్రైవేట్ లిమిటెడ్,)బి జెడ్ ఫిన్సర్వ్,)రిలయన్స్ జియ,)పాపులర్ సో మార్ట్,)నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్,)హెచ్1హెచ్ అర్,మెడ్ ప్లస్ ఫార్మసీ, శ్రీరామ్ ఫైనాన్స్ ముత్తూట్ ఫైనాన్స్,క్యాలిబర్,వాల్మార్ట్, నోఓటల్, మురళి ఫార్ఛ్యూన్ హెూటల్, ఆదిత్య ఫార్మసీ, ఎఫ్టానిక్స్, స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్ తదితర కంపెనల్లో పలు పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.కావున జిల్లాలోని పదవ తరగతి ఐటీఐ,డిప్లొమా ఇన్ మెకానిక్స్ మరియు ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 సంఎలు నుండి 35 సంవత్సరాలు లోపు నిరుద్యోగులు పూర్తి బయోడేటా,ధవ పత్రాలు జిరాక్స్ కాపీలు,ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూ కి హాజరు కావాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు 12,000 నుండి 20,000 వరకు వేతనం లభిస్తుంది అని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు www.ncs.gov.in వెబ్సైట్లో వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.ఇతర వివరాలకు 8142416211 నెంబర్ కి సంప్రదించాలన్నారు..

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల గన్నవరంలో జరిగిన ఆడుదాం ఆంధ్ర జిల్లాస్థాయి బ్యాట్మెంటన్ పోటీలలో అవనిగడ్డ పురుషుల జట్టు సభ్యులు సింహాద్రి, పోతరాజు, కళ్యాణ్ లు ద్వితీయ స్థానం సాధించగా మహిళా విభాగంలో వల్లభనేని భార్గవి, గంజాల అనూష జిల్లాలో తతీయ స్థానం సాధించారు. ఈ ఘనత సాధించినందుకు గాను వీరిని శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎం మరియా దేవి క్రీడాకారులను పీడీలను అభినందించారు. ఈ సందర్భంగా ఆడుదాం ఆంధ్ర అవనిగడ్డ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్డిఓ వాణి కృషి వలనే క్రీడాకారులు మంచి ఫలితాలు సాధించారని తెలిపారు. ఈవోపీఆర్డి పి శైలజ కుమారి, కార్యాలయం సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ వి శశికుమార్ పిఈటిలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి మధ్యాహ్న భోజన కార్మికుల వినతి

ప్రజాశక్తి-కంకిపాడు : మధ్యాహ్నం భోజనం పథకం పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంఇఈ కార్యాలయంలో కోఆర్డినేటర్‌కు కంకిపాడుకు చెందిన సిఐటియు నాయకులు వినతిపత్రం శనివారం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ కంకిపాడు మండలకార్యదర్శి తాడంకి. నరేష్ మాట్లాడుతూ మధ్యాహ్న పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంచి లక్ష్యాలకు విరుద్ధంగా నీరుగారుస్తు న్నాయని, ఈ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 23 సంవత్సరాల నుండి మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులతో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా వారి సమస్యలు పరిష్కరించకుండా వెట్టి చాకిరి చేయిస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారం లోకి రాక ముందు పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన 10 వేలు జీతం హామీని అమలు చేయాలన్నారు. ప్రతినెలా 5 తారీకు లోపు వేతనాలు, బిల్లులు చెల్లించాలని, గ్యాస్ సిలిండర్స్ ప్రభుత్వం సరఫరా చేయాలని, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు 20 రూపాయలుకి పెంచాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, వంట చేసేటప్పుడు ప్రమాదానికి గురైన వారికి నష్టపరిహారం చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాద్యాహ్న భోజపథకం మండల అధ్యక్ష,కార్యదర్శులు, యలమంద, సలీమ్, లోకేష్, శ్యామల, వెంకటేశ్వరమ్మా పాల్గొన్నారు



వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

భూహక్కు చట్టం రద్దు చేయకపోతే అసెంబ్లీ ముట్టడి

- ఒంటికాలుపై నిరసనలో న్యాయవాదులు

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన భూ హక్కు చట్టాన్ని అసెంబ్లీలో చర్చించి రద్దు చేయకపోతే అసెంబ్లీని ముట్టడిస్తాం అని మచిలీపట్నం న్యాయవాదులు స్పష్టం చేశారు.వైసీపీ ప్రభుత్వం ప్రజలకు హాని చేసేలా నూతనంగా తీసుకువచ్చిన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నం జిల్లా కోర్టులో న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు శనివారం ఒంటికాలు పై నిలబడి న్యాయదేవత విగ్రహం ఎదుట ప్లకార్డులతో పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. అనంతరం మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, తుంగల హరిబాబు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక నూతన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు గత మూడు నెలలుగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు. త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాలలో వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన భూహక్కు చట్టాన్ని అసెంబ్లీలో ప్రతిపక్షాలతో చర్చించి రద్దు చేయకపోతే రాష్ట్రంలోని న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు, వివిధ రాజకీయ పార్టీల వారిని, వివిధ సంఘాల వారిని అందరినీ కలుపుకుంటూ అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కష్ణా జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు, మాదివాడ వెంకట నరసింహారావు, మచిలీపట్నం న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి, కొట్టే రఘురాం, న్యాయవాదుల గుమస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి, పివి. ఫణి కుమారు, మహిళా న్యాయ వాదులు, కె.విజయ కుమారి, వంకా శరణ్య, లతోపాటుగా న్యాయవాదులు, డి పోతురాజు, జీవీఎల్ నరసింహారావు, టీ. సత్యనారాయణ, ఎండి మస్తాన్, లంకె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

మినుము పంటకు తెగుళ్లు : రైతుల ఆందోళన

ప్రజాశక్తి-చల్లపల్లి : ఆరుగాలం పండించిన పంట చేతికి అందుతుందనుకున్న తరుణంలో మినుము పంట తెగుళ్ల బారిన పడి పసుపుగా మారడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని కొత్త మాజేరులో మినుములు పైరులు తెగుళ్లబారినపడి పసుపు రంగుగా మారి కాయలు రావటం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైరుకు నీళ్లు అందక, తెగుళ్లు రావడంతో ఎన్ని క్రిమి సంహారిక మందులు వాడిన ఫలితం లేదని ఆవేద వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం ఎకరానికి ఆరు బస్తాలు పండగ నేడు కూలీలు ఖర్చులు కూడా రావు అని విచారం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతు కౌలు రైతుల పరిస్థితి దుర్భరంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు రుణాలు ఇవ్వకపోయినా ప్రైవేట్ వ్యాపాం ్స్తులను వడ్డీలకు తెచ్చి పంటలు పండిస్తుంటే గిట్టుబాటు లేక దళారులకు అప్ప చెప్పవలసిన దుస్థితిఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకేరు గ్రామానికి చెందిన శొంఠి శివయ్య, వేముల నరసింహారావులు మాట్లాడుతూ మినిము పైర్ తెగుళ్ల బారిన పడి పంటపాడవ్వడంతో చేసిన అప్పుల ఎలా తీరుతాయని వాపోయారు.

కొడాలిని కలిసిన సివిల్ సప్లై డిఎం



ప్రజాశక్తి-గుడివాడ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ ్వరరావు (నాని)ను శనివారం కష్ణాజిల్లా సివిల్ సప్లై నూతన డిఎం తోట వెంకట సతీష్ మర్యాద ్పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎం సతీష్ తో ఎమ్మెల్యే నాని కొద్దిసేపు చర్చిచారు.

5న నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన : కలెక్టర్



ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం నర్సింగ్ కళాశాల శంకు స్థాపన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని కష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు . శనివారం ఆయన మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల సందర్శించి శంకుస్థాపన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 5 వ తేదీన కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ వర్చువల్ విధానంలో నర్సింగ్ కళాశాల భవన నిర్మాణానికి సాయంత్రం 4 గంటల సమయంలో శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. చక్కని ప్రణాళిక నిర్దిష్టమైన కార్యాచరణతో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన అన్నారు, ఈ సందర్భంగా కలెక్టర్ పి. రాజాబాబు కార్యక్రమం నిర్వహణకు అవసరమైన పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ శాఖ పరిశీలకులు ధీరజ్ కుమార్, మచిలీపట్నం ఆర్డీవో ఎం.వాణీ, నర్సింగ్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వల్లీ, మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆశాలత, డిఎంఈ అధికారి డాక్టర్ అనిల్ పాల్గొన్నారు.

తుమ్మల కృష్ణ మృతికి సంతాపం



ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ పంచాయతీలో సుదీర్ఘకాలం ఒప్పంద కార్మికునిగా సేవలందించి, సిఐటియు అనుబంధ కార్మిక సంఘ కార్యకలాపాల్లో కీలక భూమిక పోషించిన తుమ్మల కృష్ణ (55) మృతి తీరనిలోటని సిపిఎం సీనియర్ నాయకులు శీలం నారాయణరావు సహా పలువురు సిఐటియు నేతలు పేర్కొన్నారు. అస్వస్థతకు గురై విజయవాడలో చికిత్స పొందుతూ మరణించిన తుమ్మల కష్ణ భౌతికకాయాన్ని ఆయన స్వగ్రామమైన గూడపాడులోని నివాసగహం వద్ద బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం ఉంచారు. కామ్రేడ్ తుమ్మల కష్ణ మతి సమాచారం తెలుసుకున్న సిపిఎం సీనియర్ నాయకులు శీలం నారాయణరావు, సిఐటియు మండల కార్యదర్శి కాకి రాజశేఖర్, మండల కమిటీ సభ్యులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, ఏపి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కొడాలి శ్రీనివాసరావు, పంచాయతీ కార్మికులు సిహెచ్ కోటేశ్వరరావు, ఎ.ప్రసాద్, ఎం.జయరాజు, కే.ఆదిశేషు, జె.శ్రీనివాసరావు, ఎం.సుబ్రహ్మణ్యం తదితరులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. మతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

చలో విజయవాడకు అనుమతి కోరుతూ వినతి

పెనమలూరు : ఈనెల 5వ తేదీన చలో విజయవాడ సందర్భంగా ఆ కార్యక్రమానికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ వైఎస్ఆర్ తాడిగడప మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరావుకు కార్మికులు వినతిపత్రం శనివారం అందించారు. ఈకార్యక్రమంలో పెనమలూరు మండల సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, పెనమలూరు మండల సంఘ సిఐటియు కార్యదర్శి .ఝాన్సీ, సిఐటియు నాయకురాలు షకీలా, సుజాత, స్వప్న లత. రాజ్యలక్ష్మి, జయ, మునీర్,కార్మికులు పాల్గొన్నారు.





వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ : స్వతంత్ర సమరయోధుల భవన్లో శనివారం పిడబ్ల్యుడి సంస్థ ఆధ్వర్యాన వికలాంగుల హక్కులపై రాష్ట్ర సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో విజయవాడ నగర పాలక సంస్థలో సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి మద్దతు తెలిపారు. వికలాంగుల పెన్షన్ రూ.7 వేలకు పెంచాలని, అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇల్లు ఉచితంగా నిర్మించి ఇవ్వాలని, 2016 వికలాంగుల హక్కుల చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లో వికలాంగుల జనాభా నిష్పత్తి ఆధారంగా కేటాయింపులు చేయాలని, ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, నిలుపుదల చేసిన పెన్షన్లు అర్హులైన పెన్షన్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. విద్య ఉపాధి అవకాశాలు కల్పించాలని, చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో నామినేట్ పోస్టుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ సమావేశంలో తీర్మానించారు. వీటి సాధనకై భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిడబ్ల్యుడి రాష్ట్ర అధ్యక్షులు కే శంకర్రావు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, బాలకష్ణ. మురళి సంతోష్, వెల్ఫేర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేఎం సుభాని, ఉపాధ్యక్షులు ఎం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

60వ డివిజన్‌లో సిపిఎం కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : అజిత్ సింగ్ నగర్ వాంబే కాలనీలో సిపిఎం కార్యాలయాన్ని శనివారం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ప్రారంభించారు. 60వ డివిజన్ వాంబేకాలనీ స్కూల్ సెంటర్ మెయిన్ రోడ్డులో పుచ్చలపల్లి సుందరయ్య పేరుతో సిపిఎం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబూరావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ నగరంలో కమ్యూనిస్టులు చేసిన కషి మరువలేనిదన్నారు. ప్రజల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. సమస్యలపై అవగాహన కలిగించి పోరాటాలు చేస్తూ ప్రజల వైపే నిలిచిందన్నారు. సింగ్‌నగర్ ప్రాంతంలో ఫ్లైఓవర్, రోడ్లు పూర్తి చేయడానికి ఎన్నో పోరాటాలు చేసి సాధించిన ఘనత కమ్యూనిస్టు నాయకులకు దక్కుతుందన్నారు. సింగ్‌నగర్, వాంబ్ కాలనీ, రాజీవ్ నగర్ పాత రాజీవ్ నగర్ ప్రాంతాలు అభివద్ధి చెందాయంటే కమ్యూనిస్టుల పోరాటాల వల్లనే సాధ్యమైందన్నారు. కమ్యూనిస్టులు ప్రజలకు అండగా నిలిచారన్నారు. అంగన్వాడీలకు అండగా నిలబడి వారి సమస్యలపై పోరాడి విజయం సాధించిందేందుకు కృషి చేసింది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. డంపింగ్ యార్డ్‌పై నిరంతర పోరాటం చేసి సమస్య పరిష్కరించారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రామజన్మభూమి రామాలయాన్ని అడ్డం పెట్టుకొని మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంటిని పట్టించుకోని నరేంద్ర మోడీ అమరావతిలో అభివద్ధికి నిధులు ఇవ్వకుండా మోసం చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో మూడు రాజధానులు కడతామని చెప్పి ఎక్కడ అభివద్ధి లేకుండా చేశారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో ఒక ఎమ్మెల్యే పోటీ చేయాలంటే రూ.35 లక్షల నుంచి రూ.50 లక్షలకుపైగా ఖర్చు చేసిన తప్ప టిక్కెట్లు రాని పరిస్థితి వైసిపి, టిడిపి, జనసేన పార్టీల్లో ఉందన్నారు. ఎలాగైనా ఎన్నికలలో గెలవడానికి పక్కదారులు పడుతున్నాయన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పోరాడాలంటే కమ్యూనిస్టులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి, సెంట్రల్ సిటీ కార్యదర్శి. బి రమణ రావు, సిఐటియు నాయకులు సిహెచ్ శ్రీనివాస్, ఎస్‌కె.పీరు, కుమారి పాల్గొన్నారు.



సిపిఎం కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సిహెచ్.బాబూరావు, చిత్రంలో కాశీనాథ్, రమణరావు తదితరులు

నాలుగో రోజుకు గుణదల మాత నవదిన ప్రార్థనలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దేవుని తల్లి అయిన మరియమాత ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల చేత నీరాజనాలు అందుకుంటోందని పూణే విద్యా భవన్ పిఐఎంఇ రెక్టర్ రెవరెంట్ ఫాదర్ జ్యోతి మనోహర్ అన్నారు. గుణదల మాత నూరువసంతాల మహోత్సవ నవదిన ప్రార్థనలలో భాగంగా శనివారం సాయంత్రం నాలుగోరోజు నవదిన ప్రార్థనలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గుణదల మాత పుణ్యక్షేత్రం దిన దినాభివృద్ధి చెంది నేడు 100 వసంతాల మహోత్సవాలకు సిద్ధం కావడం వెనుక ఎంతో మంది పీఠాధిపతులు, గురువులు చేసిన త్యాగాలు, కృషి ఫలితమే అందుకు నిదర్శనమని అన్నారు. మరియతల్లి ఫ్రాన్సులోలూర్ధుమాతగా, నాగపట్నంలో వేళాంకణీ మాతగా ఇంకా పలు ప్రాంతాలలో ఆరోగ్యమాతగా, సాగర్‌మాతగా అనేక పేర్లతో భక్తులకు దర్శనమిచ్చిందన్నారు. విజయవాడ కతోలిక మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్‌యేలేటి విలియం జయరాజు స్వామి మాట్లాడుతూ ఈసంవత్సరం జరిగే మహోత్సవాలు శతాబ్ది వేడుకలు కావడంతో అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అనంతరం గురువులు సమిష్టి దివ్య పూజాబలి సమర్పించారు. ఈకార్యక్రమంలో ఫాదర్ కొలకాని మరియన్న, ఫాదర్ ఎన్.డేవిడ్ రాజు, ఫాదర్ జాన్ పీటర్ తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి



రోడ్డు భద్రతా ర్యాలీ

వెంకట సత్యచలపతిరావు, కార్యదర్శులు రావి శరత్ బాబు,చెన్నుపాటి వినయ్, కోశాధికారి పొట్లూరి చంద్రశేఖరరావు, కష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ ఫౌండేషన్ కార్యదర్శి కుర్ర సాయిరాం, ఏపీ లారీ ఓనర్స్ ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు, కార్యదర్శి దాసరి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి నాదెళ్ల కష్ణ, కష్ణాడిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్ష కార్యదర్శులు కోనేరు వెంకట రమేష్, కే. జగదీశ్వరరావు,మాజీ అధ్యక్షులు మాలపాటి రామకష్ణారెడ్డి, సూరపనేని సురేష్, అంపాపురం మోడల్ డ్రైవింగ్ స్కూలు ట్రైనీలు, ప్రిన్సిపాల్ కే.ఎస్. రాజారావు తదితరులు ఈ రహదారి భద్రతా పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుర్రకథ కళాకారులు మిరియాల గంగాధర్, రవికుమార్ బందం రోడ్డుభద్రతపై ప్రజలకు అవగాహన కలిగించారు.

ఫిట్‌నెస్ ఫీజుల పేరుతో వేలకోట్ల భారం

రంగాన్ని, వాహనదారులను దెబ్బతీస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని ఒక కోటి 46 లక్షల వాహనదారులందరిపై ప్రతి సంవత్సరం ఈ భారం పడుతుందన్నారు. ఇప్పటివరకు ద్విచక్ర వాహనాలు ,స్వంత కార్లు,ఇతర రవాణా యేతర వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు అవసరం లేదన్నారు. కానీ తాజాగా ద్విచక్ర వాహనాలతో సహా అన్ని వాహనాలను ఫిట్నెస్ సర్టిఫికెట్ల పరిధిలోకి తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఈ ధర్నాలో సిపిఎం నేతలు, కార్మిక సంఘాల నేతలు పి.కష్ణ, సీతారాములు, శేఖర్, రూబేన్, సుబ్బారావు, కోరాడ రమణ, మురహరి తదితరులు పాల్గొన్నారు.

7 నుండి ఎఫ్ఎంఆర్ఎఐ జనరల్ కౌన్సిల్ సమావేశాలు

22 రాష్ట్రాలనుండి 400 మందికిపైగా ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. మీడియా సమావేశంలో యూనియన్ నాయకులు సి. హెచ్ కుమార్, మహేష్, వలి, వెంకటేశ్వర రావు, యూసఫ్ బాషా, అంజి రెడ్డి, సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : బాలికపై ఓ యువకుడు అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడిని అరెస్టు చేసి ఫోక్సో కింద కేసు నమోదు చేసినట్లు టూటౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ తిప్పే గణేష్ తెలిపారు. పోలీసుల వివరాల మేరకు పాతబస్తీ వించిపేటకు చెందిన బాలికను అదే ప్రాంతానికి చెందిన భూపతి ఉదయ్ కుమార్ అనే యువకుడు గత రెండు సంవత్సరాలుగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ఆమెను వంచించి, అత్యాచారానికి పాల్పడ్డాడు. అంతేగాక ఈనెల 1వ తేదీన ఉదయం 3 గంటల సమయంలో తీసుకెళ్లాడు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడు ఉదయ్ కుమార్‌ను శనివారం అదుపులోకి తీసుకున్నారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఫోక్సో యాక్ట్ క్రింద కేసు నమోదు చేసినట్లు సిఐ గణేష్ తెలిపారు.

కఠినంగా శిక్షించాలి : ఐద్వా

పశ్చిమ నియోజకవర్గంలోని పాతబస్తీ గొల్లపాలెం గట్టు ఏరియాలో మైనర్ బాలిక పైన అత్యాచారానికి పాల్పడిన యువకుడిని కఠినంగా శిక్షించాలని ఐద్వా పశ్చిమ సిటీ కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె పోలీసు అధికారులను కోరారు. ఇటీవల యువత మద్యం, మత్తు పదార్ధాల బారిన పడుతున్నారని, దీన్ని నియంత్రించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని అన్నారు. పోలీసులు నిస్పక్షపాతంగా వ్యవహరించి సంబంధిత కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు.

ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : విజయవాడలోని ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలలో పోస్టుల భర్తీకి దరఖాస్తులను కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.కంచర్ల సుధాకర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆడియో టెక్నీషియన్ 1 (ఒకటి), రేడియేషన్ సేఫ్టీ ఆఫీసర్1, స్పీచ్ థెరపిస్ట్ 2, సి-ఆర్మ్ టెక్నీషియన్ 2, ఓటి టెక్నీషియన్ 5, ఈఈజీ టెక్నీషియన్ 2, డయాలసిస్ టెక్నీషియన్ 2, జనరల్ డ్యూటీ అటెండెంట్ 17, సిటీ టెక్నీషియన్ 3, క్లినికల్ ఫార్మసిస్ట్ 1, స్టోర్ కీపర్ కం క్లర్క్ 3, ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్‌లీ 6, మేల్ నర్సింగ్ ఆర్డర్ లీ 3, అటెండర్లు 3, మొత్తం 50 పోస్టులకు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పూర్తి వివరాలకు https://www.smcvja.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని ప్రిన్సిపల్ సుధాకర్ ఆ ప్రకటనలో కోరారు.



ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టీఆర్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఇన్‌ఛార్జ్)గా వి.చంద్రశేఖర్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం చంద్రశేఖర్ రెడ్డి ఏలూరు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ రెడ్డికి కలెక్టర్ డిల్లీరావు శుభాకాంక్షలు తెలిపారు.



సభకు తరలిన వైసిపి శ్రేణులు

ప్రజాశక్తి - విజయవాడ : సిద్ధం సభకు రామలింగేశ్వర నగర్ నుండి వైసిపి అభిమానులు బయలదేరి వెళ్లారు. దెందులూరులో జరిగే ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సిద్ధం బహిరంగ సభకు శనివారం ఉదయం విజయవాడ తుర్పు నియోజకవర్గం 15 వ డివిజన్ రామలింగేశ్వర నగర్ నుండి మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ళ చల్లా రావు ఆధ్వర్యంలో నాలుగు బసులలో వందలాది మంది వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. ఈ బస్సులకు విజయవాడ డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ జెండా ఊపి పంపారు.

62 మంది వాహనచోదకులకు జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : మద్యం సేవించి వాహనాలు నడిపిన 62 మంది వ్యక్తులకు న్యాయమూర్తి జరిమానా విధించారు. 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 62 కేసుల్లో మద్యం సేవించి వాహనాడు పడిపిన వాహన చోదకులను శనివారం ఆరో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ వారి న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి జి.లెనిన్ బాబు 55 మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున, మిగిలిన ఏడుగురికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున జరిమానా విధించారు.



ప్రజాశక్తి వార్తకు స్పందన

పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజాశక్తి వార్తకు అధికారులు స్పందించారు. ముత్యాలంపాడులో నిత్యం పైప్‌లైన్ లీకేజీలపై శనివారం వార్తను ప్రచురించింది. దీంతో అధికారులు స్పందించి టీచర్స్ కాలనీ ఫస్ట్ లైన్‌లో పైప్‌లైన్ లీకేజి సమస్యను పరిష్కరించారు. అలాగే యు.వి.నరసరాజు రోడ్డు అంబేద్కర్ కాలనీ సమస్యను పరిష్కరించారు.

రాజ్యాంగ హక్కుల్ని పరిరక్షించుకోవాలి

ప్రజాశక్తి - విజయవాడ : భారత దేశ రాజ్యాంగంలో కల్పించ బడిన హక్కులు పట్ల విద్యార్థి లోకానికి అవగాహన ఉండాలి వాటిని పరిరక్షించుకో వాలని నాల్గవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి పి రాజారాం సూచించారు. స్వచ్ఛంద సేవా సంస్థ మానవత నగర శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం స్థానిక కే బి సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చట్టాలు హక్కుల పట్ల న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న రాజారాం

'సిద్ధం' సభకు తరలిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి మోపిదేవి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏలూరు జిల్లా దెందులూరులో తలపెట్టిన సిద్ధం సమావేశానికి అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు నేతత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. అవనిగడ్డ నియోజకవర్గం లోని 6 మండలాల నుంచి సిద్ధం కార్యక్రమానికి ప్రత్యేకంగా బస్సులను పార్టీ శ్రేణుల కోసం ఏర్పాటు చేశారు. మోపిదేవి బస్టాండ్ వద్ద శనివారం రమేష్ బాబు పార్టీ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడుతూ, త్వరలో రానున్న ఎన్నికలలో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ ను గెలిపించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మోపిదేవి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరరావు (బుల్లి) పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం జోనల్ ఇన్చార్జి కడవకొల్లు నరసింహారావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో సిద్ధం కార్యక్రమానికి దెందులూరు తరలి వెళ్లారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి మండలం పాగోలు నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఏలూరు సిద్ధం సభకు ప్రత్యేక బస్సులో తరలివెళ్లారు. గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాసరావు, వైఎస్సార్సీపీ నాయకుడు అయ్యంకి నాగబ్రహ్మాచారి, సాయి, రాజులపాటి నాంచారయ్య, మాజీ సర్పంచ్ పైడిపాముల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పాగోలు, మేకావారిపాలెం నుంచి పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఏలూరు సిద్ధం సభకు బయలుదేరి వెళ్లారు. ముందుగా సర్పంచ్ తోట శ్రీనివాసరావు వైసీపీ జెండా ఊపి బస్సు ప్రారంభించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** దెందులూరులో సీఎం జగన్ సభకు మండలం నుండి పెద్ద సంఖ్యలో వైసీపీ శ్రేణులు శనివారం తరలి వెళ్లారు. స్థానిక వైయస్సార్ బ్రిడ్జి వద్ద పార్టీ శ్రేణులు బస్ ర్యాలీని వైసిపి నాయకులు, పాలేటి చంటి, మండల పార్టీ అధ్యక్షులు సాయన రవికుమార్, గుదే రవి ప్రారంభించారు. అలాగే వడ్లమన్నాడు గ్రామం నుంచి గ్రామ సర్పంచ్ కటికల జ్యోతి లత, పిఎసిఎస్ అధ్యక్షులు శేషం గోపి, పెన్నేరు ప్రభాకర్ రావు, ఎంపీటీసీ మండవ దిలీప్ కుమార్ ప్రారంభించారు. అలాగే అన్ని గ్రామాల నుండి వైఎస్ఆర్ పార్టీ శ్రేణులు సభకు తరలి వెళ్లారు. **ప్రజాశక్తి-పెడన :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైఎస్ఆర్సిపి జెండాను వేయడానికి ఈ సిద్ధం కార్యక్రమం తొలిమెట్టని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పల హారిక అన్నారు. శనివారం బస్టాండ్ ప్రాంగణంలో ఏలూరు జిల్లా దెందులూరులో నిర్వహించనున్న సిద్ధం కార్యక్రమానికి బయలుదేరిన బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపాలిటీ, రూరల్ మండలంతో పాటు గూడూరు, బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల నుంచి దాదాపు 4,000 మంది కార్యకర్తలు, అభిమానులు, గహనిర్మాణ లబ్ధిదారులు, డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పల రాము ఆధ్వర్యంలో వీరందరికీ రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేశారు.


మోపిదేవి మండలం నుంచి...


పెడన మండలం నుంచి...


గుడ్లవల్లేరు మండలం నుంచి..



ఎస్‌విఎల్‌బిలో ఉత్సాహంగా వీడ్కోలు వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు కు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ రాధాకృష్ణారావు కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమా మహేశ్వరరావు ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2023 సంవత్సరంలో ఇంటర్ లో 988 మార్కులు సాధించిన తక్కెళ్ళ తేజస్వినికి, ఇంటర్ మొదటి సంవత్సరం 483 మార్కులు సాధించిన పి భావానికి 4న నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులను కూడా సత్కరించారు. అనంతరం రాధాకష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల కషి ఉంటే ఏదైనా సాధించవచ్చునని, కష్టపడి చదివితే విజయం అదే వస్తుందని తెలిపారు. పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా మానసిక స్థిరత్వంతో పరీక్షలకు సిద్ధం కావాలని భయాన్ని వదిలి ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల నత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

కేశినేని నానిపై బుద్దా వెంకన్న ఆగ్రహం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : టిడిపిలో గెలిచి వైసిపిలో చేరిన కేశినేని శ్రీనివాస్ (నాని) చంద్రబాబుపై నోరు పారేసుకుంటున్నారని, దీన్ని సహించబోమని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఫైర్ అయ్యారు. శనివారం వన్‌టౌన్‌లో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు టిక్కెట్లు అమ్ముకుంటున్నాడని అంటున్నారని, కేశినేని నాని వంటి అబద్దాల కోరు రాకతో మైలవరం ఎమ్మెల్యే వసంత కష్ణప్రసాద్ బయటకు వచ్చారని అన్నారు. కేశినేని నానితో తిరిగితే తనకు ఓటమి తప్పదనే వసంత వైసీపీని వీడారన్నారు. నాని వెనక పట్టుమని పదిమంది కూడా వెళ్లలేదని, విజయవాడ పశ్చిమ విషయంలో రాజీనామా చేస్తానని చంద్రబాబును బ్లాక్ మెయిల్ చేశాడని, నియోజకవర్గ ఇన్ ఛార్జిగా ఉన్న సమయంలో నాని ఒక్క సమావేశం కూడా పెట్టలేదని అన్నారు. సమావేశంలో తెలుగుదేశం నాయకులు కామా దేవరాజు, కొట్టేటి హనుమంతరావు, గణపా రాము, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై వాహనాలు నిలిపితే చర్యలు : సిఐ

ప్రజాశక్తి - భవానీపురం : ప్రజల సమస్యలు, ఇబ్బందులు తొలగించేందుకు నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ విజబుల్ పోలిసింగ్ చేపడతామని భవానీపురం పోలీస్‌స్టేషన్ సీఐ వి.కష్ణ తెలిపారు. భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాలలో రోడ్డుకు అడ్డంగా పెట్టిన ఆటోల వాహనదారులకు, తోపుడు బండ్ల యజమానులకు శనివారం సిఐ కృష్ణ కౌన్సిలింగ్ ఇచ్చారు. విద్యాధరపురంలోని కుమ్మరపాలెం సెంటర్ నుండి సితార సెంటర్ వరకు రోడ్డుకి అడ్డంగా నిలిపి ఉన్న తోపుడు బండ్లను, ఆటోలను నిలిపి ఉన్నవారికి ఆ వాహనాలన్నీ రోడ్డుకి అడ్డంగా పెట్టరాదని భవానీపురం సిఐ వి.కష్ణ కౌన్సిలింగ్ ఇచ్చారు, ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా రోడ్లు ఎప్పుడు క్లియర్‌గా ఉండాలని, ప్రతిరోజు భవానీపురం స్టేషన్ పరిధిలో పోలీసులు స్ట్రీట్ వాక్ ఉంటుందన్నారు. ఇప్పటికే స్వాతి థియేటర్ నుండి జోజి నగర్ చర్చి ప్రాంతం వరకు విజుబులింగ్ పోలీస్‌లో భాగంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా రోడ్లపై నిలిపి ఉన్న బండ్లను, ఆటోలను తొలగించామని, వారందరికీ కౌన్సిలింగ్ ఇచ్చి హెచ్చరికలు జారీ చేశామని సీఐ కష్ణ తెలిపారు. వాహనదారులు, తోపుడు బండ్లపై వ్యాపారం నిర్వహించే వారు కూడా సహకరించాలని కోరారు.



మాట్లాడుతున్న బండి రామకృష్ణ

బాలశౌరికి సంఘీభావంగా నేడు భారీ ర్యాలీ

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆదివారం పార్టీలో చేరుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని 100 కార్లు, 10 బస్సులతో మచిలీపట్నం నియోజవర్గం నుండి మంగళగిరి రాష్ట్ర పార్టీ కార్యాలయానికి జన శ్రేణుల ప్రయాణ ఏర్పాటు చేశామని అన్నారు. మధ్యాహ్నం మచిలీపట్నం కార్యాలయంలో జనసైనికులకు భోజన ఏర్పాటు చేశామని భోజనాల అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు మచిలీపట్నం కార్యాలయం నుండి ర్యాలీగా రేవతిసెంటర్, కోనేరు సెంటర్, మూడు స్తంభాల సెంటర్ మీదుగా మంగళగిరి రాష్ట్ర పార్టీ కార్యాలయానికి చేరుకుంటారని బండి రామకష్ణ తెలిపారు. .ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు శ్రీపతి వాకాలరావు, గడ్డంరాజు, మహమ్మద్ సమీర్, జన్ను నాగరాజు, మోకా రవి,కూనపురెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా కెజి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక వియస్ సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్. సంతోష్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు సాధ్యమైనంత సమయం వారి పిల్లలతో గడపగల్గితే వారికి చెడు ఆలోచనలు కలుగవనీ తద్వారా మంచి మార్గంలో పయనించ గలరనీ పేర్కొన్నారు. అదే రీతిలో వ్యక్తిత్వం మనిషికి ఆభరణం లాంటిదన్నారు. మంచి వ్యక్తిత్వానికి మంచి నడవడిక ముఖ్యమని, కానీ ఆధునిక ప్రపంచంలో అందరూ మొబైల్ కు బానిసలుగా మారారన్నారు. మొబైల్ అవసరమే కానీ నిత్యవసరం కాదని , మిమ్మల్ని చూసి మీ పిల్లలు అలవాటు పడతారని, కాబట్టి అవసరం మేరకే మొబైల్ ఉపయోగించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో యుకెజి పూర్తి చేసుకున్న విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్, ఇతర బ్రదర్స్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. కెజి విద్యార్థులు చక్కటి హావభావాలను ప్రదర్శిస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ రెవ. బ్రదర్. జిమ్మీ కురియోకోస్ , రెవ. బ్రదర్. భల్లా జోసఫ్ , రెవ. బ్రదర్. జయబాలన్ కెజి తరగతుల కోఆర్డినేటర్ యేకాంబరి, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



వైసిపి పాలనలో రాష్ట్రం సర్వనాశనం : జనసేన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మరొకసారి ప్రజల్ని మోసం చేసి కల్లబొల్లి మాటలు చెబుతూ రాష్ట్ర భవిష్యత్తుని సర్వనాశనం చేసి, ఇంటి కుక్క పథకం పేరుతో ప్రజలను మోసం చేస్తూ ప్రతి ఇంటిపై 15 రకాల పన్నులు వేసి సిఎం జగన్, వైసిపి మోసం చేస్తుందని జనసేన పశ్చిమ ఇన్‌చార్జ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ ధ్వజమెత్తారు. ఇంటింటికి రాబోయే జనసేన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా శనివారం వన్‌టౌన్‌లోని పాడి స్ట్రీట్‌లో మహేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర భవిషత్ బాగుండాలి అంటే జనేసేన, టీడీపికి మద్దతుగా నిలవాలన్నారు. ఈ రాష్ట్రాన్ని నాలుగున్నర సంవత్సరాలుగా సర్వనాశనం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, మొబీనా, షాహినా, నసీమా, పిల్ల శ్రీకాంత్, ప్రసన్న, బొట్టు రవి,శనివారపు శివ, బోట్ట సాయి పాల్గొన్నారు.

టిడిపి విజయానికి కృషి చేయాలి : కాగిత

ప్రజాశక్తి-పెడన : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కషి చేయాలని పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కాగిత కష్ణ ప్రసాద్ అన్నారు. శనివారం సిపిఐ నియోజవర్గ రైతు సంఘం అధ్యక్షులు బండి అరుణ్ ప్రసాద్ ను కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న రైతు సమస్యలపై చర్చించారు. తొలుత కష్ణ ప్రసాద్ 16 వార్డులోని పార్టీ ప్రధాన కార్యదర్శి వాహెబ్ ఖాన్, మైనార్టీ నాయకులు ఎండి హామీదుల్లా (గుజ్రాల్), అయూబ్ ఖాన్,ఎన్నికల్లో సమిష్టిగా కషిచేసి పార్టీని ప్రగతి పథంలో నడిపించాలని సూచించారు. 16వ వార్డులో ఇటీవల గుండెపోటుతో గోపు శేషగిరిరావు సతీమణి మరణించడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనారోగ్యంగా ఉన్న అబ్దుల్ ఖయ్యూం, రౌతుల రావమ్మ, కలసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. 19వ వార్డులో ఇటీవల నారా చంద్రబాబు నాయుడు అరెస్టు తో గుండెపోటుకు గురై బైపాస్ సర్జరీ చేయించుకున్న పరసా వెంకటరావు ని పరామర్శించి రానున్న రోజుల్లో కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటానని కష్ణ ప్రసాద్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు పరసా. సూర్యనారాయణ, ఆయా అవార్డుల టిడిపి ఇన్చార్జ్ సేనాపతి అజయ్ కుమార్, పరసా. జితేంద్ర, ఓణం గోపాలస్వామి,పరసా.లక్ష్మణ్ కుమార్ (జుజ్జుపండు) తదితరులు పాల్గొన్నారు.

'బాబు ష్యూరిటీ' అన్ని బూత్‌ల్లో ప్రారంభించాలి : టిడిపి

ప్రజాశక్తి-ఉంగుటూరు : "బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ" కార్యక్రమాన్ని అన్ని బూతులలో బూత్ ఇంచార్జులు ప్రారంభించాలని రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గోపీచంద్ అన్నారు. ఉంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులతో శనివారం మండల పార్టీ అధ్యక్షుడు ఆరుమళ్ళ వెంకటకష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన గోపీచంద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మహానాడులో ప్రకటించిన పథకాలను అమలు చేస్తారని, ఈ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి కలిగే లబ్ధిని వివరించాలన్నారు.



హాకీ క్రీడాకారులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పిల్లలకు బాల్యంలో క్రీడలు చాలా ప్రాముఖ్యమైనవని ప్రదీప్ ఫార్మ్స్ అధినేత ప్రదీప్ అన్నారు. ప్రతి ఏటా తమ సంస్థ తరపున క్రీడాకారులకు అవసరమైన క్రీడా సామగ్రిని అందించటం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రదీప్ ఫార్మ్స్ వారి ఆధ్వర్యంలో శనివారం సింగ్ నగర్ లోని ఎంబివికె స్టేడియంలో 25 మందికి పైగా క్రీడా కారులకు రూ.50 వేలు విలువ చేసే హాకీ స్టిక్స్, జెర్సీలతో పాటు వాళ్ళకి కావాల్సిన అన్ని రకాల క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధినేత ప్రదీప్ మాట్లాడుతూ పిల్లలకు బాల్యంలో క్రీడలు చాలా ప్రాముఖ్యమైనవని చెప్పారు. ఈ సందర్భంగా కోచ్ రాజశేఖర్‌ను అభినందించారు. రాజ శేఖర్ లాంటి కోచ్‌లు అరుదుగా ఉంటారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రదీప్ చిరు సత్కారం చేశారు. కార్యక్రమంలో తారక చక్రవర్తి, రాజీవ్, దినేష్ పాల్గొన్నారు.

కంటి కేన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఈ నెల 4వ తేదీ ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం ఎల్.వి. ప్రసాద్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో కంటి కేన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆసుపత్రి స్పెషలిస్ట్, క్యాంపస్ హెడ్ డాక్టర్ అనసూయ గంగూలి కపూర్ వెల్లడించారు. మూడు ఏళ్ల లోపు పిల్లలలో సంభవించే రెటోనోబ్లాస్టోమా కంటి కేన్సర్ పట్ల అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించామన్నారు. రెటో నోబ్లాస్టోమా కంటి క్యేన్సర్ అత్యంత ప్రాణాంతక మైనదని, పిల్లల దృష్టికి ప్రమాదం కలిగిస్తుందన్నారు. పిల్లల కంటిలో తెల్లని ప్రతిబింబం కంటి కేన్సర్‌కు సంకేతం కావచ్చని, అటువంటి పరిస్థితి కనిపిస్తే వెంటనే నేత్ర వైద్య నిపుణులను సంప్రదించాలన్నారు. వీలైనంత త్వరితంగా దీనికి చికిత్స చేయటం కీలకమైనదని, ఈ కంటి కేన్సర్ గురించి అవగాహన తక్కువ కావటం వలన భారతదేశంలో పిల్లలలో ఏటా 1500 కొత్త కేసులు బయట పడుతున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయన్నారు. ఈ కేన్సర్ కేసులలో అధిక భాగం చివరి దశలో గుర్తించటం, సకాలంలో సరియైన చికిత్స అందించకపోవటం కారణంగా 50 శాతం యువత ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు.



5 నుండి పిఎంజె జ్యువెల్స్ హాఫ్ శారీ అండ్ వెడ్డింగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యుత్తమమైన ఆభరణాల బ్రాండ్‌గా పేరొందిన పిఎంజె జ్యువెల్స్, విజయవాడలో బిగ్గెస్ట్ హాఫ్ శారీ అండ్ వెడ్డింగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్‌ను ఫిబ్రవరి 5 నుండి ఫిబ్రవరి 7 వరకు బందర్ రోడ్ రోడ్‌లోని వివంత హోటల్‌లో నిర్వహిస్తునట్లు నిర్వహకులు కె. ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవం 10వేల హస్తకళలతో రూపొందించిన డిజైన్‌లను ప్రదర్శిస్తుందన్నారు. ఇందులో మునుపెన్నడూ చూడని హాఫ్ చీర సెట్‌లు, మిరుమిట్లు గొలిపే వజ్రాలు, సంపన్నమైన బంగారంతో కూడిన క్లిష్టమైన వివాహ ఆభరణాలు ఉన్నాయని తెలిపారు. సాంప్రదాయక, సమకాలీన గాంభీర్యం కలగలిసి ఆధునిక వధువును ఆకర్షించేలా రూపొందించబడిన సున్నితమైన హాఫ్ చీరల సేకరణపై ఎగ్జిబిషన్ యొక్క ప్రత్యేక ఆకర్షణ ఉంటుందని పేర్కొన్నారు.

కప్పల తక్కెడ

టిడిపి, వైసిపి రాజకీయాలు 'కప్పల తక్కెడ' మాదిరిగా సాగుతున్నాయి. ఆయా పార్టీలకు చెందిన నేతలు, ప్రజాప్రతినిధులు వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ పార్టీల తరపున టికెట్ వస్తే సరి..లేకుంటే పక్క పార్టీలోకి దూకుతున్నారు. మరికొందరు ఇంకా ఆ ప్రయత్నాల్లో ఉన్నారు. నైతికత, సిద్ధాంతాలు లేకుండా పక్క చూపులు చూస్తున్నారు. ప్రజల ప్రయోజనాలను, సమస్యలను పట్టించుకోకుండా తమ స్వార్ధ ప్రయోజనాలే లక్ష్యంగా రాజకీయాలు నడుపుతున్నారు. ఇందుకు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలే ఉదాహరణ.

7 వీక్షణం

ఇటీవల పలువురు నేతలు టిడిపి నుండి వైసిపిలోకి, వైసిపి నుండి టిడిపిలోకి వచ్చారు. వీరిలో ప్రధానంగా విజయవాడ ఎంపి కేశినేని (శ్రీనివాస్) నాని టిడిపి వీడి వైసిపిలో చేరారు. తనకు కాకుండా తన సోదరుడు కేశినేని చిన్నికి టిడిపి విజయవాడ ఎంపి టికెట్ ఇస్తారని తెలియడంతో ఆయన వైసిపిలో చేరారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరి ఆ పార్టీ తరపున మళ్లీ విజయవాడ లోక్‌సభ స్థానానికి పోటీలో నిలిచారు. అలాగే కేశినేని నాని అనుయాయుడిగా ఉన్న తిరువూరు మాజీ ఎంఎల్ఎ నల్లగట్ల స్వామిదాసు కూడా ఆయన దారిలోనే సాగారు. అప్పటి వరకు టిడిపిలో పనిచేసిన నల్లగట్ల సిఎం సమక్షంలోనే వైసిపిలో చేరి ఆ పార్టీ తరపున తిరువూరు అభ్యర్థిగా రంగంలో నిలిచారు. వచ్చే ఎన్నికల్లో పోరుకు తమ అభ్యర్థులను ప్రకటిస్తున్న వైసిపి ఇప్పటి వరకు రెండు జిల్లాల్లోని రెండు పార్లమెంట్, ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు దఫదఫాలుగా ఇన్చార్జులను ప్రకటించింది. ఆరు జాబితాలను విడుదల చేసిన వైసిపి మొత్తం 14 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను ఎనిమిది నియోజకవర్గాలకు ఇన్చార్జులను నియమించింది. మచిలీపట్నం, విజయవాడ పార్లమెంట్ స్థానాలకు కూడా సమన్వయకర్తలను ప్రకటిచింది. అవనిగడ్డ సిట్టింగ్ సింహాద్రి రమేష్‌బాబును మచిలీపట్నం ఎంపి అభ్యర్థిగా ప్రకటించింది. అలాగే అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును నియమించింది. రమేష్‌బాబు తొలుత ప్రజారాజ్యం పార్టీలో ఉన్నారు. ఆ పార్టీ అభ్యర్థిగా అవనిగడ్డ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. రాష్ట్ర విభజన తర్వాత వైసిపిలో చేరారు. అలాగే అవనిగడ్డ అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులైన సింహాద్రి చంద్రశేఖరరావు కుటుంబానికీ రాజకీయ నేపథ్యం ఉంది. ఆయన తండ్రి సింహాద్రి సత్యనారాయణ టిడిపి తరపున అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్లు గెలిచి రెండుసార్లు మంత్రి పదవులను అలంకరించారు. అయితే అనూహ్యంగా సత్యనారాయణ కుమారుడైన డాక్టర్ చంద్రశేఖరరావు వైసిపి తరపున అవనిగడ్డకు ఇన్చార్జిగా నియమితులు కావడం చర్చకు దారి తీసింది. వైసిపి జాబితాల్లో మచిలీపట్నం, పెడన, పెనమలూరు అసెంబ్లీ స్థానాలకు ఇన్చార్జులుగా నియమితులైన వారు కాంగ్రెస్ నుండి వచ్చిన నేతలే. పెనమలూరు నుండి సీటు దక్కని వైసిపి సిట్టింగ్ ఎంఎల్ఎ కొలుసు పార్థసారధి టిడిపిలో చేరే అవకాశం ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. వైసిపి నుండి సమన్వయకర్తలుగా నియమితులుకాని తిరువూరు, మైలవరం, విజయవాడ సెంట్రల్, పెనమలూరు సిట్టింగ్ ఎంఎల్ఎలు రక్షణనిధి, వసంత కృష్ణప్రసాద్, మల్లాది విష్ణు, కొలుసు పార్థసారథి టిడిపితో టచ్‌లోకి వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. వసంత, పార్థసారథి ఇప్పటికే చంద్రబాబును కలిసి ఆ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. ఈ రెండు జిల్లాల్లోని 14 స్థానాలకుగాను ఇంకా ఆరు స్థానాలకు వైసిపి సమన్వయకర్తలను నియమించాల్సి ఉంది. రెండు ఎంపి స్థానాలకు అభ్యర్థులను అధిష్టానం ఖరారు చేసింది. టిడిపి మాత్రం ఇంకా ఒక్క నియోజకవర్గానికి కూడా అభ్యర్థిని ప్రకటించలేదు. తమకు టికెట్ ఇవ్వకపోతే ఊరుకునేదిలేదంటూ టిడిపి చెందిన పలువురు నేతలు ఇప్పటికే ఆ పార్టీ అధినేత చంద్రబాబుకు హెచ్చరికలు పంపుతున్నారు. పశ్చిమం నుండి టికెట్ ఆశిస్తున్న మాజీ ఎంఎల్‌సి బుద్దా వెంకన్న, మాజీ ఎంఎల్ఎ జలీల్‌ఖాన్ ఎవరికి వారు బలప్రదర్శనకు దిగారు. టిడిపి అధిష్టానం కూడా తమ అభ్యర్థులను ప్రకటిస్తే ఆ పార్టీ నుండి వలసలు పెరిగే అవకాశం ఉంది.

- ఎం.బి.నాథన్.

జీవితం నవ్వులమయం కావాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను ధైర్యంగా ఎదుర్కొని నవ్వులమయ జీవితం సాధించాలని పలువురు వక్తలు సూచించారు. శనివారం సాయంత్రం 'సుమధుర కళా నికేతన్' తెలుగు హాస్య నాటికల పోటీలు మూడవ రోజు హాస్యానందంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రముఖ నాటక రచయిత డాక్టర్ దీర్ఘాసి విజయ భాస్కర్ కు శనగల కబీర్ దాస్ స్మారక పురస్కారం అందించి ఘనసత్కారం చేశారు. సమాజ చైతన్యం కోసం, సమకాలీన వ్యవస్థ పై అస్త్రంగా నాటక రచన చేసిన విజయ భాస్కర్ అభినందనీయులని వక్తలు గోళ్ళ నారాయణ రావు, నాటక రచయిత కందిమళ్ళ సాంబశివరావు, అనకాపల్లి నాయుడు కొనియాడారు. తనకు అందించిన పురస్కారానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సభలో సుమధుర అధ్యక్ష కార్యదర్శులు సామంతపూడి నరసరాజు పి.వి.భాస్కరశర్మ, గౌరవాధ్యక్షులు ఎంసిదాస్ సందేశాలందించారు. సభా ప్రారంభానికి ముందు ప్రత్యేక ప్రదర్శనగా న్యూ స్టార్ మోడ్రన్ థియేటర్స్, విజయవాడ వారి చే డాక్టర్ ఎం ఎస్ చౌదరి రచన, దర్శకత్వంలో 'కపిరాజు' నాటిక ప్రేక్షకులను విశేషంగా అలరించింది. రావణ-విభీషనుల మధ్య అహంకారం, వాలి-సుగ్రీవుల మధ్య అధికారం చిచ్చు పెట్టగా, ఆ రెండింటిని వదలి అడవుల బాట పట్టిన రామ-లక్ష్మణులు భగవంతులుగా నిలబెట్టిన ధర్మం, ఇలా ఇతి హాసాల్లో నిక్షిప్తమైన అనుబంధాల మచ్చుతునక 'కపిరాజు' ప్రదర్శన. చక్కని ఆహార్యం, దుస్తులు, రంగాలంకరణ ఆకట్టుకున్నాయి. పాల్గొన్నవారిలో ఎక్కువ మంది యువత కావడం అభినందనీయం. పోటీ విభాగంలో పండు క్రియేషన్స్, కొప్పోలు వారు 'పక్కింటి మొగుడు' గోవిందరాజుల నాగేశ్వరరావు రచనను, బాలినేని నాగేశ్వరరావు దర్శకత్వంలో 'పక్కింటి మొగుడు' వినోద భరితంగా సాగింది.



నాటిక ప్రదర్శిస్తున్న దృశ్యం

ఇందులో హరనాథబాబు, నాగేశ్వరరావు, దేవసేన, సురభి లలిత, వెణకట శేషయ్య, శ్రీరామమూర్తి నటించారు. భార్యాభర్తలు సఖ్యతగా ఉంటేనే ఆస్తి దక్కుతుందనే నిబంధనతో, భార్యగా నటించి అవస్థలు పడటం నవ్వులమయంగా సాగిందీ నాటిక. అనంతరం యువభేరి థియేటర్ ఆర్గనైజేషన్, హైదరాబాదు వారిచే అక్కల తామేశ్వరరావు రచనను, వడ్డాది సత్యనారాయణ దర్శకత్వంలో 'బూడిద' నాటిక ప్రదర్శించారు. ఎక జంట తాను తినక ఇతరులకు పెట్టక ఉన్నదాంతో సంతప్తి చెందక అడ్డదారుల్లో సంపాదించి అందలం ఎక్కాలనుకునే భార్యాభర్తల కదే వినోదాత్మకంగా చూపారు. సునయన, సత్యనారాయణ, వర్మ, కామేశ్వరయ్య, రామన్ నటించారు. చివరగా ఎస్ డేవిడ్ రాజు రచన, దర్శకత్వంలో భద్రం ఫౌండేషన్ వెల్ఫేర్ సొసైటీ, విశాఖపట్నం వారు 'కలిసుంటే' నాటిక ప్రదర్శనతో ఆద్యంతం అలరించారు. భారతీయ, హిందూ వ్యవస్థలో చిన్న చిన్న కారణాలతో ఛిన్నా భిన్నం అవుతున్న కుటుంబ వ్యవస్థ ఉమ్మడిగా ఉండి రేపటి తరానికి ఆదర్శం అంటూ ఆద్యాంతం హాస్యాన్ని జోడించి ప్రదర్శించారు. ఇందులో ప్రకాష్, విజయసాయి, డేవిడ్ రాజు, శివజ్యోతి, సంధ్యా ప్రియదర్శిని నటించారు. నాటికల పట్ల ప్రేక్షకులు మంచి ఆధరణ చూపారు.

డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ 4వ యూనిట్ 100 రోజుల వేడుక

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రం 4వ యూనిట్ నిరంతరాయంగా విద్యుత్పత్తి చేసి విజయవంతంగా 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ వేడుక నిర్వహించారు. ద్వితీయ దశ జనరల్ డివిజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో చీఫ్ ఇంజనీర్ (ఓ అండ్ ఎం) పి.నవీన్ గౌతమ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్ గౌతమ్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి, ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన అధికారులు, ఇంజనీర్లు, ఉద్యోగ, కార్మికులందరికీ శుభాభినందనలు తెలిపారు. భవిష్యత్తులో అందరూ మరింతగా కృషి చేసి సంస్థకు ఎన్నో పేరు ప్రఖ్యాతలు తేవాలని ఉద్యోగులందరినీ ఆయన కోరారు. ద్వితీయ దశ సూపరింటెండింగ్ ఇంజనీర్ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ ఈ విజయంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్, వెంకటరావు, ఈ ఈ శ్రీనివాసరెడ్డి, ఇతర విభాగాధిపతులు ,ఇంజనీర్లు మహిళా ఇంజనీర్లు పాల్గొన్నారు.

కంచికచర్ల ఎంపిడిఒగా దీప్తి

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండల పరిషత్ అభివద్ధి అధికారిగా ఎ.దీప్తి శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా తాడికొండ ఎంపిడిఒగా పనిచేస్తూ ఎన్నికల బదిలీల్లో భాగంగా ఎ.దీప్తి ఎంపిడిఒ కంచికచర్ల వచ్చారు. ఎన్నికలు బదిలీల్లో భాగంగా తొలుత నరసరావుపేట ఎంపిడిఒ ఎన్.వెంకటేశ్వరరావు గురువారం కంచికచర్ల ఎంపిడిఒగా పదవి బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా నుండి చందర్లపాడు ఎంపిడిఒగా బదిలీ అయిన దీప్తి, మోడిఫైడ్ ఆర్డర్స్ ద్వారా కంచికచర్ల ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ ఎంపిడిఒ పనిచేసిన కె.శిల్ప తెనాలి ఎంపిడిఒగా బదిలీ అయ్యారు.

బూడిద అక్రమ రవాణా నిలిపివేయాలని నిరసన దీక్ష

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం విటిపిఎస్ అకౌంట్స్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు తుమ్మలపాలెం ఎంపిటిసి సభ్యులు పోలిశెట్టి తేజ ఆధ్వర్యంలో నిరసన దీక్ష శిబిరం శనివారం ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పూలమాలవేసి నివాళులర్పించి టిడిపి జనసేన శ్రేణులు నిరసన దీక్ష చేపట్టారు. నిరసన దీక్షకు టిడిపి నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, జనసేన ఇన్చార్జి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ కాలుష్య ప్రభావిత ప్రాంతాలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని, కాలుష్య ప్రభావిత ప్రాంతాలకు అధికారికంగా రావాల్సిన సిఎస్ ఆర్ నిధులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. బూడిద వాయు కాలుష్యం, జల కాలుష్యం, శబ్ద కాలుష్యాన్ని ఆపకపోతే ఇంకా పెద్ద ఎత్తున ఆందోళన ఉధతం చేస్తాం. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.